శుభవాస్తు

విదేశాలలో నివసించే భారతీయుల కోసం

# వాస్తు సలహాలు


రచన :

సురేష్ సిద్ధాంతి

శ్రీశైలం, కర్నూలుజిల్లా

# కృతజ్ఞతలు

శ్రీహరి సహాయం లేకపోతే పుస్తకాలు తయారయ్యేవే కావు. ప్రతి ఒక్క పుస్తకానికి ఏదో ఒక విధంగా తన సహాయాన్ని సంపూర్ణంగా అందిస్తూ ఆదరిస్తున్న నా ప్రియతమ ఆత్మీయుడు శ్రీ మెడికుర్తి శ్రీహరి గారికి (దుబాయ్),

అడిగిన తక్షణమే ప్రతి ఒక్క సహాయాన్ని మనస్ఫూర్తిగా అందించి, ఆదరించి, ప్రోత్సహించి పుస్తకాల విడుదలకు సహకరిస్తున్న బెంగుళూరు మహానగరం నందలి కాంక్రీట్ ఇండియా కంపెనీ లిమిటెడ్ ఛైర్మన్ శ్రీ విజయ భాస్కర్ రెడ్డి గారికి మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి గారికి,

విదేశాల్లో నివసించే వారి కోసం ఓ చిరు పుస్తకాన్ని వ్రాయమని, అందులో స్థలం కొనే వారికి, గృహము కొనబోయే వారికి, గృహం నిర్మించే వారి కోసం కొన్ని సలహాలను తెలపమని కోరి ఈ పుస్తక విడుదలకు సహకరించిన అమెరికా యందలి లాస్‌ఏంజల్స్‌లో నివసించే నందకుమార్ వేమా గారికి, ఇంగ్లాండ్ రాజధాని లండన్‌లో ఉండే వీరబాబు సాగా గారికి, మలేషియా యందలి చంద్రశేఖర్ ఉప్పల గారికి, ఆస్ట్రేలియాలో నివసించే సుధాకర్ మలినేని వారికి,

అకింత భావంతో పుస్తకాన్ని టైపు చేసి మీకందించిన మా ప్రియతమ డి.టి.పి ఆపరేటర్ చిరంజీవి షేక్నావలికి,


**సందర్శించండి.**

**www.subhavaastu.com**

**ప్రపంచంలోనే**

**పూర్తిగా వాస్తు వివరాలను, ప్లానులను, వివిధ భాషలలో**

**వివరంగా విషయాన్ని**

**అందించే**

**అతిపెద్ద వాస్తు వెబ్‌సైట్**

# అంకితం



అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, అర్థనిమీలిత నేత్రుడు, ఆనంద స్వరూపుడు, అనాథ రక్షకుడు, పిలిస్తే పలుకు శ్రీ శ్రీశైల మల్లయ్య, మాతాభ్రమరాంబికాదేవి లకు, వినయపూర్వక భక్తి ప్రపత్తులతో......

– సురేష్ సిద్ధాంతి



**విషయసూచిక**


| | | |
|---|---|---|
| 1. | వాస్తు గురించి క్లుప్తంగా | 5 |
| 2. | వాస్తు ఓ మూఢ నమ్మకమా, శాస్త్రీయమా ? | 6 |
| 3. | వాస్తు ఎవరికి పనిచేస్తుంది ? | 9 |
| 4. | విదేశాల్లోని మన వారికి వాస్తు సలహాలు | 10 |
| 5. | అతి ముఖ్యమైన విషయాలు | 20 |
| 5. | ప్రపంచంలోనే అతిపెద్ద వాస్తు వెబ్‌సైట్ | 23 |
| 6. | ముఖ్యసూచన | 24 |
| 7. | నన్ను ఎలా కలవాలి! | 25 |
| 8. | మిగిలిన వాస్తు పుస్తకాలు | 26 |

# వాస్తు గురించి క్లుప్తంగా

పూర్వ కాలం అనగా రాజుల కాలం నుంచే వాస్తు వాడుకలో ఉంది. అయితే అప్పట్లో ఇప్పుదున్నంత సమాచార విప్లవం లేదు. కేవలం రాజులు, చక్రవర్తులు, ధనవంతులు మాత్రమే వారికి సమాచారం అందే అవకాశం ఎక్కువగా ఉన్నందువల్ల ఈ వాస్తు గురించి తెలుసుకొని పాటించడం జరిగింది. మిగిలిన జనులు ఈ అవకాశాన్ని వాడుకోలేక పోయారు. అయితే కాలగర్భంలో ఎన్నో మార్పులు సంభవించి రాజులు, రాజ్యాలు పోయాయి. ప్రజాపరిపాలనలు వచ్చాయి. దీనివల్ల ప్రతి ఒక్కరికి స్వాతంత్ర్యం లభించింది. ఇది ఒక కారణము, తరువాత సమాచార విప్లవం వల్ల ప్రజలందరికి వాస్తు గురించి పరిచయమయింది. అసలు వాస్తు అంటే ఏమిటి ? ఒక స్థలము గాని ఒక నిర్మాణము గాని వాస్తు శాస్త్ర రీత్యా ఉన్నట్లయితే ఆ స్థలములోగాని, ఆ నిర్మాణములో గాని ఉన్నవారు అభివృద్ధి చెందగలరు. వాస్తుపట్టు లేని గృహము ఆ ఇంట నివసించువారికి అభివృద్ధిని కలిగించడం ఎంతో కష్టము. ఇక్కడ ముందుగా వాస్తు అనే పదానికి సరైన నిర్వచనము ఇవ్వడము చాలామందికి కష్టముగా ఉంది. ఉదాహరణకు 'కష్టము' అనే పదానికి అర్థము బాధ, నొప్పి అని చెప్పుకోవచ్చు. అలాగే వాస్తు అనే పదానికి సరైన నిర్వచనము ఇవ్వవలసి ఉంది. ఇక్కడ నావరకు నా నిర్వచనము వాస్తు అంటే **"అభివృద్ధికి అనుకూలమైన నిర్మాణము".** ఇంకొక నిర్వచనము కూడా ఇస్తున్నాను. **"మనశ్శాంతిని ప్రసాదించే నిర్మాణము".** అనగా వాస్తు రీత్యా నిర్మించిన గృహమునందలి నివసించు వారికి కలిగించే మానసిక ప్రశాంతత.

మానసిక ప్రశాంతత లేని వారికి ఎన్ని ఉన్నా ఏమీ లేనట్లే. మనస్సు ప్రశాంతంగా ఉన్నవారి కన్నా గొప్పవారెవరు ! ధనము ఎప్పటికీ మానసిక శాంతిని ఇవ్వలేకపోవచ్చు. ప్రతి ఒక్కదాన్ని ధనముతో కొనలేము. ధనముతో కొనలేనివి ఎన్నో ఉన్నాయి. ఉదా: అమ్మ ప్రేమ. తల్లి ప్రేమ అన్నిటికన్నా స్వచ్ఛమైనది. ముఖ్యంగా వాస్తు చేసే పని ఏమంటే తృప్తికరమైన జీవితాన్ని మీకు అందించే పనిని తను తీసుకుంటుంది. ఉదా: ఒక కుటుంబంలో ఒక వ్యక్తి కలెక్టర్ కావాలని ఎంతో ఆశపడి అహర్నిశలూ శ్రమించి చదువుకుంటాడు. ఇటువంటి వ్యక్తి వాస్తుశాస్త్ర రీత్యా నిర్మాణమైన ఒక గృహంలో వున్నప్పుడు అతని కోరికలు ఫలించేలా ఆ గృహం యందు గల వాస్తు అతనికి సహాయం చేసి విజయాన్ని అందించును.

ఒక వ్యాపారి పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టి స్పెక్యులేషన్‌కు సిద్ధమవుతాడు. మంచి వాస్తు పట్టుగల గృహము యందు ఈ వ్యాపారి వున్నచో అతనికి ఏ మాత్రం నష్టం రానీయక లాభం వచ్చే లాగున ఆ గృహము యందలి వాస్తు అతనికి సహకరిస్తుంది. ప్రజలకు ఇంతకంటే ఇంకేం కావాలి?

మంచి వాస్తు పట్టు గల గృహం యందు నివశించు గృహస్థులకు ఉన్నతమైన జీవితాన్ని అందించి, సంఘములో కీర్తి ప్రతిష్ఠలు లభించేలా చేసి మనశ్శాంతి జీవనాన్ని ప్రసాదిస్తుంది. అంతేగానీ వాస్తు పట్టుగల గృహం యందు నివశించు వారు మహారాజులౌతారనో లేదా ప్రెసిడెంట్ అవుతారనో చెప్పడం సరైన పద్ధతి కాదు.

కొందరు వాస్తు అనేది లేదని వాదిస్తారు. వారికి నేను సూచించేది ఒకటే. ఎలాగూ గృహం

నిర్మిస్తున్నారు కదా. నిర్మించేదేదో వాస్తు శాస్త్రరీత్యా నిర్మాణం కావించండి. దీని వల్ల మీకొచ్చే నష్టం అంటూ ఏమీ ఉండదు. వాస్తు శాస్త్రరీత్యా గృహ నిర్మాణం జరిగినప్పుడు కుటుంబ సభ్యులకు మానసిక శాంతి పుష్కలంగా లభిస్తుంది. ఈ విషయాన్ని గుర్తుంచుకొని వాస్తుశాస్త్రరీత్యా నిర్మాణాలు సాగించాలని నా సలహా.

## వాస్తు ఓ మూఢ నమ్మకమా ? శాస్త్రీయమా ?

మన భారతదేశంలో పూర్వ కాలం నుండి అనేక మూఢ నమ్మకాలు పుడుతూ, పెరుగుతున్నాయి. ఇప్పటికీ మీరు గమనించే ఉంటారు. బయటకు వెళ్ళేటప్పుడు ఇంట్లో ఎవరైనా తుమ్మితే కాసేపు కూర్చొని వెళ్ళమని పెద్దలంటూ ఉంటారు. పిల్లి ఎదురొస్తే మంచిది కాదని, బయటకు వెళ్ళు నప్పుడు భర్తను కోల్పోయిన స్త్రీ ఎదురొతే అశుభమని ఇలా రకరకాలుగా మూఢ నమ్మకాలు మనలో నాటుకొని పోయాయి.

విదేశాలలో పిల్లులను ఇంటిలోనే పెంచుకుంటూ అనేక విధాలా ముద్దుచేస్తూ సమయం గడుపు తుంటారు. కొన్ని దేశాలలో బయటకు వెళ్ళునప్పుడు పిల్లి ఎదురొతే ఎంతో శుభమని తలుస్తారు. ఇది ఆ దేశస్థుల మూఢనమ్మకాలు. మరి మనదేశ మూఢనమ్మకము సరైనదా? ఆ దేశ మూఢనమ్మకము సరైనదా! మూఢ నమ్మకము పేరే మూఢము. మూఢము అనగా ఒక అర్థము "మూర్ఖము" అని కూడా ఉంది. శాస్త్రీయములేనిదే ఏదైననూ నమ్మకము, అపనమ్మకము, మూఢనమ్మకము కిందికే వస్తాయి. ఏవో కొన్ని ఉదాహరణలు పట్టుకొని కొందరు చేసిన దుష్ప్రచారాలవల్ల ఎన్నో విషయాలు ఇప్పటికీ మూఢ నమ్మకాలుగా వర్ధిల్లుతున్నాయి. విద్యలేనిచోట ఇటువంటి నమ్మకాలు మూఢత్వాన్ని సంతరించుకొని మూఢనమ్మకాలుగా పాలిస్తున్నాయి. మన దేశంలో విద్యావంతులు తక్కువ. కావున మూఢనమ్మకాలు ఎక్కువగా ప్రబలి ప్రజలను అశాంతతకు గురిచేస్తున్నాయి. పెద్దలు కొన్ని విషయాలను నేరుగా తెలుపలేక ఒక నమ్మకము క్రింద చెప్పడంతో ఆ విషయాన్ని ఆచరించడం జరుగుతూ వస్తూంది. ఉదాహరణకు ఉదయం లేవంగానే కుడిచేతి ప్రక్కగా లేవమని ఇప్పటికీ ఇండ్లలోని పెద్దలు చెప్పడం మీరు గమనించే ఉంటారు. మరి ఇది నమ్మకము అనుకోవాలా ? మూఢ నమ్మకము అనుకోవాలా?మరి దీనికి శాస్త్రీయత ఉందా లేదా ? శాస్త్రీయత ఉన్నప్పుడు తప్పనిసరిగా ఆచరించవలసినదే. ఎడం పక్కగా లేస్తే గుండెకు బరువు అవుతుంది. దీనివల్ల మానవ శరీరానికి ప్రమాదం. ఈ విధానంలో చెప్పితే త్వరగా అర్థంచేసుకుని సహకరించరని,ఆరోగ్యాలు సరిగా చూసుకోరని ఓనమ్మకంగా చెప్పితే అదే మూఢ నమ్మకము కింద మార్పు చెంది పాటిస్తారని తలచినారు పెద్దలు. ఇటువంటివే ఎన్నోవిషయాలు చెప్పుకోవచ్చు. పూర్వ కాలంలో ఇప్పటిలా అనుకూలతలు లేవు. వైద్యులు లభించరు. సమాచారం సకాలములో అందించుకోవడానికి చాలా కష్టము. కావున కొన్ని పద్ధతులుపాటిస్తూ వారు ఆ కాలరీతిగా సుఖజీవనాన్ని గడపాలని భావించి కొన్నిశాస్త్రీయమైన పద్ధతులను నమ్మకాల కింద మార్చి అనుసరించేట్లు చేశారు.

ఆ కాలానికి వారి ఆలోచన విధానం సరైనదే. ఈ కాలంలో ఆ నమ్మకాలన్నింటిని పాటించాల్సిన అవసరం లేదు.

ఉదాహరణకు బయటకు వెళ్ళునప్పుడు, ఇతర ప్రాంతాలకు వెళ్ళునప్పుడు ఇంట్లో ఎవరైనా తుమ్మితే కాసేపు కూర్చోమని చెప్పేవారు. ఆనాడు ఆరోగ్యాలు సరిగా లేకపోతే అనారోగ్య పీడితులకు వైద్యమందించాలంటే బహు కష్టమైనది కావున, సహజముగా తుమ్మువారు అనారోగ్యముతో ఉన్నవారు కాబట్టి వారి శ్రేయస్సును కోరుతూ ఈ ఏర్పాటు (నమ్మకాన్ని) చేయడం జరిగి ఉండవచ్చు. ఆనాడు యాంటిబయాటిక్స్ అనగా రోగక్రిములను నాశనం చేయు మందు అంత శక్తి కలిగి ఉన్నవి అందరికీ అందుబాటులో ఉండేవి కావు. కావున ప్రతి ఒక్క విషయంలో వారు ఆరోగ్యపరంగా అందరూ బాగుండాలనే ఉద్దేశ్యంతో ఎన్నో నమ్మకాలను ప్రవేశపెట్టారు. మరి ఈనాడు వీధి వీధికి మందుల దుకాణాలలో యాంటిబయాటిక్స్ లభిస్తున్నాయి. కావున ఆనాటి నమ్మకాలను అన్నింటిని ఈనాడు అంత తీక్షణతతో తీస్కోవాల్సిన అవసరం లేదు.

మీరు ఒకసారి ఇతర ప్రాంతానికి వెళ్లునప్పుడు పిల్లి ఎదురైతే అలాగే వెళ్ళండి. ఈ విషయం గురించి కాస్త కూడా ఆలోచన చేయవద్దు. మీకు మీ పనులు అవుతున్నాయో లేదో అనే విషయం గమనించండి. పది సార్లు పిల్లి ఎదురైనప్పుడు మీ పనులు జరుగక పోతే చచ్చినట్లుగా ఈ నమ్మకాన్ని శాస్త్రీయముగా తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ఇదే శాస్త్రీయమైతే పైన చెప్పినది జరగడం నిజమైతే ప్రభుత్వం వారే ఈ విషయంగా ప్రజలకు అవగాహన కలిగించేవారు.

సమాజంలో ఇంకొక నమ్మకము కూడా ప్రబలి వర్ధిల్లుతున్నది. అదే ముగ్గురు వెళ్ళడం. ముగ్గురు వెళ్ళితే పనులు కావా ! దీనికి ఏ విధమైన శాస్త్రీయత ఉంది ? హిందూ ధర్మ శాస్త్రాల ప్రకారం 3 సంఖ్యను త్రిమూర్తుల క్రింద తీసుకుంటారు. మరి త్రిమూర్తులంటే మహాశక్తిమంతులు. మహా విష్ణువు, పరమేశ్వరుడు, బ్రహ్మదేవుడు. కలసిన వారే త్రిమూర్తులు కదా. మరి ఎందుకు ముగ్గురు వెళ్ళితే పనులు కావు అంటారు ? పూర్వ కాలంలో ఎవరికో ఒకరికి కొన్నిసార్లు ముగ్గురు వెళ్ళినప్పుడు పనులు జరుగకపోయి ఉండవచ్చు. ఈ విషయాన్ని ఇతరులకు తెలిపి ఉండవచ్చు. ముగ్గురు వెళ్ళితే పని జరుగదు అని, సరి సంఖ్యలో వెళ్ళింటే పని జరిగిందని తెలిపి ఉండవచ్చు. ఇంకేం బడబాగ్నిలా ఈ నమ్మకము ప్రబలి అందరికీ తెలిసి ఉంటుంది. ఇదే నిజమైతే రోడ్లమీద అంతనూ ముగ్గురు వెళ్ళవద్దని పోస్టర్లు ఉంటాయి కదా! దీనికి ఏ మాత్రమైనా శాస్త్రీయత ఉందా ? శాస్త్రీయత లేనప్పుడు, నిరూపించలేనప్పుడు అది శాస్త్రీయత కిందకు రాదు. శాస్త్రీయత కిందకు రానప్పుడు పదిమందికీ బలంగా తెలపడానికి వీలుకాదు. ఆచరించమని చెప్పడానికి వాదులాడుకోవలసి వస్తుంది.

ఇప్పుడు వాస్తు ఓ మూఢనమ్మకమా లేక శాస్త్రీయమా ? ఈ విషయంగా మనం కాస్త సంభాషించుకుందాము. కాసేపు వాస్తు ఓ మూఢ నమ్మకము కింద తీసుకుందాము. ఇదే విషయంగా ఒక పదివేల మందితో మాట్లాడి చూడండి. ఒకవేళ ఎక్కువ శాతం మూఢ నమ్మకం కిందనే వస్తే వాస్తు ఓ మూఢ నమ్మకం అనే విషయానికి కాస్త బలం పెరిగినట్లే. ఈనాడు ఏ నిర్మాణము తీసుకున్నా వాస్తురీత్యా నిర్మించుకుంటున్నారు. కాస్త ఆగండి, మీ అనుమానం నాకు అర్థమైంది. మరి వాస్తు శాస్త్రీయమైనప్పుడు మరి ప్రభుత్వం ఎందుకు ఈ విషయమై ప్రజలకు సిఫార్సు చేయలేకపోతోంది. ప్రభుత్వంలోని భాగమైన చాలా మంది ప్రభుత్వాధికారులు తమ స్వంత ఇళ్ళకు వేలకు వేలు పోసి వాస్తు

సిద్ధాంతులను పిలిపించుకొని తమ నిర్మాణాలను, గృహాలను సరిచేయించుకుంటున్నారు. అదే ప్రభుత్వభవనాల విషయం వచ్చేటప్పటికి శనగలు తిని చేయి కడుక్కునే విధానంగా పట్టిపట్టనట్లుగా, అంటీ అంటనట్లుగా దూరదూరంగా ఉంటారు.

అందుకే ఈనాడు ఎన్నో ప్రభుత్వ శాఖలు ప్రజలను మెప్పించలేక పోతున్నది. సరైన న్యాయం చేయలేక పోతున్నాయి. అవినీతి రాజ్యం ఏలుతోంది. లంచ గొండితనం ప్రబలిపోతోంది. కొందరు శాఖాధిపతులు ఆర్థికపరంగా బలుస్తు న్నారు. అదేప్రభుత్వ శాఖలు నాశనమవుతున్నాయి, చెడ్డపేరు తెచ్చుకుంటున్నాయి. ఉదాహరణకు చెప్పుకుంటే చాలా ప్రభుత్వ శాఖలు ఉన్నాయి. అయితే బహిరంగంగా బయటకు కాగితంమీద తెలుపుకోలేని దుస్థితిలో ఉన్నాము. నాకే కొన్ని ఉదా హరణలు జరిగినాయి. పెద్ద పెద్ద అధికారులు తమ ఇళ్ళకు వాస్తు చూపించు కున్నారు. నాకున్న ఆశక్తి దృష్ట్యా మీ ఆఫీసులకు కూడా వాస్తు చూస్తానని తెలిపినాను. ఎందరో విసుక్కున్నారు. కొద్ది రోజులుంటాం తరువాత వెళ్ళిపోతాము. ఈ ఆఫీసుల గురించి మాకెందుకు అని అన్నవారున్నారు.

వాస్తురీత్యా మనదేశాన్ని పరిశీలన చేస్తే అప్పులు మనలను అంత త్వరగా వదలవు. రాజకీయాలు భ్రష్టుపడతాయి. నాయకులు అనేక నిందలు మోస్తారు. సంస్కృతి దెబ్బ తింటుంది. మత కలహాలు ప్రబలుతాయి. ప్రజలకు నాయకులపై విశ్వాసం సన్నగిల్లే అవకాశం ఎక్కువ. అనేక రీతులుగా ప్రకృతి విలయాలు సంభవించే అవకాశాలు మెండు. అతివృష్టి, అనావృష్టి ఎక్కువగా గోచరిస్తాయి. ఆర్థికంగా లేచి నిలబడాలనుకున్నంతలోనే కిందపడే అవకాశాలు ఎక్కువ. ప్రస్తుతం మన దేశ పరిస్థితి ఏమిటి ? పైన చెప్పుకున్న వాటిలో కొన్నైనా జరిగాయో లేదో మీ ఆలోచనకే వదిలివేస్తున్నాను.

వాస్తు నిరూపింపబడలేకపోయినట్లయితే ఇంతమంది ఎందుకు పాటిస్తారు. దేశ విదేశాలలో ఎందుకు పాటిస్తున్నారు. వాస్తు పాటించిన ప్రైవేటు సంస్థలు ఎంత అభివృద్ధిని సాధించాయో మీ అందరికీ ఎరుకే. ప్రత్యేకించి నాద్వారా మీరు తెలుసుకోవలసిన అవసరం లేకపోవచ్చు. మన దేశమే కాదు, ఎన్నో విషయాలను వాస్తు పరంగా పరిశీలన చేస్తే ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. ఉత్తరంలో బరువులు ఉండడం మంచిది కాదు. ఆర్థిక పతనానికి ఇదొక ముఖ్యకారణం నైఋతిలో బరువులు అనేక విధాలా శుభములు కలిగిస్తాయి. మనదేశానికి హిమాలయాలు ఉత్తరంలో ఉండడం, ఈ హిమాలయాలే చైనాకు నైఋతి కావడం, చూశారా విచిత్రం ! ఎన్నింటిలోనో మా అంత గొప్పవాళ్ళు లేరు అనే అమెరికా వాళ్ళను సైతం చైనీయులు వారి తెలివి తేటల ద్వారా కనిపెట్టిన కొత్త వస్తువుల ద్వారా రాత్రిళ్ళు నిద్దర్లు లేకుండా చేస్తున్నారు.

భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత కూడా లేని జపాన్ దేశస్థులు ఈనాడు ఎంత అభివృద్ధి చెందారో మనందరికీ ఎరుకైన విషయమే. ప్రపంచాన్ని సాంకేతిక నైపుణ్యంతో ఆశ్చర్యచకితుల్ని చేస్తున్నారు. సూర్యుడు ఉదయించిన తక్షణము మొదటిగా సూర్య కిరణాలు జపాన్ దేశం మీద పడుతున్నాయి. ఆ తరువాత అవి ప్రసారమవుతూ మిగతా దేశాల మీద ప్రసరిస్తున్నాయి. ఏ స్థలం మీద అయితే మొదటిగా సూర్య కిరణాలు పడతాయో అక్కడ అభివృద్ధి తథ్యం. కావుననే ఈశాన్య భాగం గృహస్థులు ఇతరుల కన్ననూ అభివృద్ధి స్థానంలో ఉంటారు. సూర్య కిరణాలు మొదటిగా ఈశాన్యం

భాగం పైననే పడతాయి. అంతవరకూ ఎందుకు కొన్ని వేల సంవత్సరాల క్రితం నుండే మన భారతీయులు సూర్యుడు ఉదయించక పూర్వమే సూర్య నమస్కారాలు చేసుకుంటూ సూర్య భగవానుని తొలి కిరణం పడిన తక్షణం అర్ఘ్యం వదులుతూ కొలుస్తున్నారు. శాస్త్రీయంగా సూర్య భగవానుని ఉషా కిరణాలు చాలా శుభకరమని సైన్సు, శాస్త్రజ్ఞులు తెలుపుతున్నారు. ఇతరుల కన్నా సూర్య నమస్కారాలు చేసిన వారు ఎక్కువ జ్ఞానమును కలిగి ఉండడం మనం గమనిస్తూనే ఉన్నాము. విద్యలో వీరు అధిపతులు అవుతున్నారు. సూర్య కిరణాల గురించి ఇంకొక ఉదాహరణ కూడా. పాలు తాగే పిల్లలను సూర్యోదయాత్ సూర్య కిరణాలు వారిపై పడేలాగ పెద్దలు పిల్లలను బయటకు తీసుకువచ్చి ఎత్తుకొని కాసేపు అయ్యాక లోనికి వెళ్తారు. కారణం సూర్య కిరణాల శక్తిని పిల్లలకు అందించాలని.

కావుననే ఈశాన్య భాగంకు ఇంత విలువిస్తూ ఉన్నాము. ఈశాన్యములో ఎక్కువ భాగం ఖాళీ ఉంటే సూర్య కిరణాలు బాగా పడతాయి. వారికి అభివృద్ధి కూడా ఎక్కువగా ఉంటుంది. ఏ వీధి గృహం వారైనా ఈశాన్య విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. ఇప్పుడు ఈశాన్య విషయం శాస్త్రీయంగా ఋజువైనది. ఇక మిగిలిన ద్వారములు, ఎత్తు పల్లాలు, బరువులు, పల్లములు అన్నిటికీ శాస్త్రీయత ఉంది. వాటి గురించి వ్రాస్తూ పోతే ఈ పుస్తకం సరిపోదు. అందుకే తక్కువ ఉదాహరణలతో ఎక్కువ అర్థం వచ్చేలాగ శాస్త్రీయతను తెలపడమైనది.

## వాస్తు ఎవరికి పని చేస్తుంది!

సూర్యకిరణాలు ఎవరి మీద పడతాయి, ఎవరి మీద పడవు? పై ప్రశ్నకు ఇది సరైన సమాధానం. వీరని, వారని, ధనవంతులని, బీదలని, భారతీయులని, విదేశీయులని, మంచివారని, చెడ్డవారని, పిల్లలని, పెద్దలని, ఆడవారని, మగవారని ఇలాంటి భేదభావాలు వాస్తుకు లేవు. ఇది నిరూపించ బడిన ఒక శాస్త్రం. అందుకే విశ్వజననీయమైనది. ఎందరికో ప్రీతికరమైనది. ఎక్కువ జనులచే పాటింపబడుచున్నది. వేనవేల రెట్లుగా కీర్తింపబడుచున్నది. వాస్తుకు ఎవరిపై పనిచేయాలి, ఎవరిపై పని చేయకూడదు అనే జ్ఞానం లేదు. నీడ ఎలా అయితే మనిషిని అంటిపెట్టుకొని ఉంటుందో అలాగే వాస్తు కూడా నిర్మాణాలను అంటిపెట్టుకొని ఉంటుంది. అయితే ఇక్కడ ఒక విషయం కాస్త ఆలోచించవలసి ఉంటుంది. అదియే సమయము. కొన్ని ప్రదేశాలలో త్వరగా ప్రభావం చూపిస్తుంది. కొన్ని ప్రాంతాలలో కాస్త ఆలస్యంగా ప్రభావం చూపిస్తుంది. ఇది "పరిసర వాస్తు"పై ఆధారపడి ఉంటుంది. వాస్తు అనేది మనిషి కాదు. మనస్సు అనేది అసలుకు లేదు. ఇది కంటికి కనిపించదు, గాలిలాగా. కంటికి కనిపించని గాలి లేదు అని అంటే, వాస్తు కూడా లేనట్లే. కనిపించ నంత మాత్రాన లేదు అనుకోవడం సరైన విధానం కాదు. వాస్తు ప్రభావం ప్రతి నిర్మాణం మీద అందులో నివశించువారి మీద తప్పకుండా ఉంటుంది. మనిషి రోగానికి వైద్యుడెలాగో స్థల రోగానికి వాస్తు అలాగ.

# విదేశాల్లోని మన వారికి వాస్తు సలహాలు

సాంబశివరావుది కృష్ణా జిల్లా. వీరు 2006వ సంవత్సరం జనవరి లేదా ఫిబ్రవరిలో అనుకుంటాను ఫోన్ చేశారు. తమ ఇంటికి వాస్తు చూడటానికి రావాలని కోరాడు. ఇతను ఎలక్ట్రీషియన్. ఎప్పుడైనా విజయవాడకు వచ్చినప్పుడు మీ ఇంటికి వస్తానని తెలిపిననూ వినక ప్రత్యేకించి నా కోసమే రండి అని బలవంతం చేశాడు. మీ ఒక్కరి కోసమే అంటే నాకు కూడా చాలా ఖర్చులు వస్తాయని నేను కూడా ఫీజు తీసుకుంటానని తెలిపాను. నేను ఏం చెబుతున్నా వినడు, ఆయన చెప్పేది ఒక్కటే మీరు వచ్చేయండి. మీకు ఇవ్వవలసిన ఫీజును ఎప్పుడో తీసిపెట్టాను అనడంతో నాలుగు రోజుల తర్వాత విజయవాడకు వెళ్లాను. వీరు నన్ను ఎందుకు పిలిచారో చూడండి.

సాంబశివరావు ఒక ఎలక్ట్రీషియన్. ఏది ఏమైననూ దుబాయ్‌కు లేదా సౌదీ అరేబియాకు వెళ్లి పని చేసి సంపాదించుకోవాలని వీరి కోరిక. నేను వెళ్లిన మీదట నాకోసం ఒక డీలక్స్ లాడ్జీలో ఏ.సి.గదిని బుక్ చేయించాడు. ఒక ఎలక్ట్రీషియన్ ఏమిటి, డీలక్స్ లాడ్జీలో ఏ.సి. గదిని బుక్ చేయించడం ఏమిటని తెగ ఆలోచన చేశాను. నేను ఏమైనా పొరపాటున విన్నానా అనుకున్నాను. అయితే నేను విన్నది నిజమే.

ఉదయం 8 గంటలకు వస్తానని తెలిపాడు. మీరు నమ్మండీ నమ్మకపోండి ఖచ్చితంగా 8 గంటల సమయానికి గదికి వచ్చాడు. ఒక నిమిషం కూడా తేడా లేదు. ఇతని సమయ పాలనకు నాకు చాలా సంతోషమైనది. పూర్తిగా తృప్తిపడ్డాను. ఎంతో ఆదరంతో, ఆప్యాయతతో మాట్లాడారు. వారి ఇంటికి వెళ్లాము. విదేశాలకు వెళ్లాలన్న వీరి కోరికను తీర్చాల్సిన బాధ్యత నాపై ఉంది. పూర్తి జాగ్రత్తలు తీసుకొని గృహాన్ని పరిశీలించి చేయవలసిన సవరణలను చెప్పాను. దాదాపుగా రెండు దినాలు పని, మూడు వేల రూపాయలు ఖర్చు కూడా కాగలదు. వీరి ఇంటి ప్రోగ్రామ్ ముగిసిన తర్వాత నేను వెళ్లడానికి ఉద్యుక్తుణ్ణయ్యాను. అంతట మీ ఫీజు తీసుకోండి అంటూ లోనకు వెళ్లి ఒక తాళం వేసిన స్టీలు పెట్టెను తెచ్చాడు. నా ముందే తమ పిల్లవాడిని వేరే వారి ఇంటికి పంపి తాళం చెవి తెప్పించుకొని తాళం తీసాడు. ఈ పద్ధతి అంతా ఎందుకో నాకు అర్థము కాలేదు. దాదాపుగా సంవత్సరం నుంచి ఆ స్టీలు పెట్టెకు పైన ఉన్న కంతలో నుంచి సొమ్మును వేస్తాడట. అవసరానికి ఆ డబ్బును వాడకూడదని తాళం చెవిని వేరే చోట జాగ్రత్త చేశారట. వీరి ముందుచూపుకు, వాస్తు సవరణల కోసమై వీరు పడిన తాపత్రయము చూసి హృదయం ద్రవించి పోయింది. ఏ రీతిలో చూసినా స్ఫురద్రూపి, సమయ పాలన పాటిస్తాడు, ఉత్తముడు, ఒక ఆశయ సాధన కోసం శ్రమిస్తున్నాడు. ఏది ఏమైనా వీరి దగ్గర డబ్బు తీసుకోకూడదని నిర్ణయించుకొని అతను ఎంత బలవంతం చేస్తున్నా డబ్బు తీసుకోకుండా బయటకు వచ్చేశాను. ఎలాగో కుటుంబ సభ్యులందరూ బ్రతిమాలి ఎంత వద్దని చెబుతున్నా వినకుండా పోతుంటే నా ప్రయాణ ఖర్చులకు మాత్రం తీసుకున్నాను. వారి ఇంట సెలవు తీసుకొని వేరే ఊరికి వెళ్లిపోయాను.

కొద్ది రోజులు గడిపోయాయి. దాదాపుగా ఈ విషయాన్ని పూర్తిగా మరచిపోయాను. 8 నెలలు గడిచిన పిదప ఒక విచిత్రమైన నెంబర్ నుంచి నాకు ఫోన్ వచ్చింది. నెంబర్ చూడంగానే విదేశాల నుంచి వచ్చిన ఫోన్ అని తెలిసింది. ఫోన్ చేసింది సాంబశివరావు. తను ప్రస్తుతం దుబాయ్‌లో ఒక

పేరు మోసిన కంపెనీలో ఎలక్ట్రీషియన్‌గా కుదురుకున్నానని పూర్తీ సంతోషాన్ని వ్యక్త పరిచాడు. వీరి ఆనందం చూసి నాకు కూడా సంతోషం కలిగింది. కష్టపడే వాళ్లకు అన్నీ బాగా జరుగుతాయని ఇంకోసారి రుజువైంది. దాదాపు 10 నిమిషాలు మాట్లాడి ఫోన్ పెట్టేశాడు. తర్వాత నెలలో తిరిగి ఫోన్ చేశాడు. మీరు ఫీజు తీసుకోలేదు, నేడు మీ పేరున డబ్బు పంపుతున్నానని, తప్పకుండా తీసుకోవాలని విజయవాడ ప్రోగ్రామ్‌కు ఎంతైతే మాట్లాడామో దానికి మూడింతలు సొమ్మును నాకు పంపాడు. డబ్బు పంపిన దానికి కాదు కానీ వీరి నిజాయితీకి ముచ్చట కలిగింది. ఈ కాలంలో ఇంతగా మాటపై నిలబడే వారు ఎందరు.

విదేశాలకు వెళ్లిన వారు పుష్పక విమానాలపై వెళ్లరు. ఎంతో కష్టపడి సొమ్ము కూడబెట్టి ఎన్నో త్యాగాలు చేసి విదేశాలకు వెళతారు. ఈ విషయాన్ని నేను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను. ప్రస్తుతం మీరు విదేశాలలో ఉన్నారు. మీరు సులభంగా విదేశాలకు వెళ్లారా లేక ఎంతో కష్టపడి విదేశాలకు వెళ్లారా అనే విషయం మీకు మాత్రమే తెలుస్తుంది. అయితే ఎందరో విదేశాలకు వెళ్లిన వారి సంగతి తీసుకుంటే కనాకష్టం పడి విదేశాలకు వెళ్లి ఉంటారు.

విదేశాలకు వెళ్లాలంటే గ్రహ అనుకూలతలు, గృహ అనుకూలతలు ఉండాలి. ఈ రెండూ ఉన్నందువల్లే మీరు విదేశాల్లో ఉన్నారు. మీ మొదటి రోజులను ఎప్పటికీ మరువరాదు. నా కస్టమర్స్‌లో సాంబశివరావు లాంటి వాళ్లు ఎక్కువగా ఉండాలని తలుస్తాను. మాటపై నిలబడితే అభివృద్ధి తప్పకుండా వస్తుంది. సమయపాలన కూడా అభివృద్ధికి చాలా ముఖ్యము.

విదేశాల్లో ఉన్న వారందరూ సంతోషంగా, హాయిగా ఉన్నారని అనుకోవడము సరికాదు. వారి కష్టాలు వారికుంటాయి. ఉద్యోగంలో వచ్చే ఇబ్బందులు, కుటుంబ సమస్యలు, స్వదేశంలోని వారి నుంచి వచ్చే సమస్యలు, ఇంకా ఎన్నో ఇబ్బందులు, కొన్ని చెప్పుకునేవి, ఇంకొన్ని చెప్పుకోలేనివి ఎన్నో ఉంటాయి. అయితే ఒక విషయాన్ని మీరు గమనించాలి. వాస్తు శాస్త్రరీత్యా మీకు అనుకూలం జరిగి ఉంటుంది కాబట్టి విదేశీయానం ఏర్పడినది. విదేశాలకు వెళ్లాలన్న ఎందరో కోరిక నేటికీ కూడా తీరకపోవచ్చు. రకరకాల సమస్యలతో వేగిపోయి అమెరికా... అమెరికా అంటూ తలుస్తూ ఉంటారు. విదేశాలకు వెళ్లలేక పోతున్నందుకు మౌనంగా మనస్సులో రోధిస్తూ ఉంటారు.


అమెరికాలో ఉంటే వాస్తు పని చేయదా! ఏ దేశంలో ఉన్నా వాస్తు పని చేస్తుంది. ఈ విషయాన్ని ఎప్పటికీ, ఏనాటికీ మరవరాదు. అమెరికా విడాకుల రాజ్యంగా ప్రసిద్ధి పొందిన విషయం అందరికీ తెలిసినదే కదా! మన భారతదేశం నుంచి అమెరికాకు వెళ్లిన వారు ఎందరో విడాకులు తీసుకున్నారు. అయితే ఒక్క క్షణం వాస్తు శాస్త్రంపై ఆలోచన చేసి ఉంటే ఎంత బాగుండేది, వాస్తు శాస్త్రమును పాటించి ఉంటే విడాకులు అనే విషయమే లేకుండా భార్యభర్తలిరువురూ సంతోషంగా జీవించేవారు కదా! వీరి పిల్లలు తల్లిదండ్రుల ప్రేమానురాగాలును చక్కగా పంచుకునేవారు కదా. మీరు బాగా చదివిన వారే. వాస్తు అనునది ఒక శాస్త్రము. ఇదేమీ మాయ కాదు, మంత్రము కాదు, ఇది ఒక నిరూపించబడినటువంటి శాస్త్రము. ఈ శాస్త్రము యొక్క విలువను గుర్తించకపోవడం దురదృష్టము. ఎందరో చదువుకున్న వారు, గొప్ప గొప్ప ఉద్యోగాల్లో ఉన్న వారు నేడు వాస్తు శాస్త్రమును పాటించి ఉన్నతులు అవుతున్నారు. మనశ్శాంతితో జీవిస్తున్నారు. వారిని చూసి అయినా మన మైండ్‌సెట్‌ను మార్చుకోవడం అవసరమే

కదా. భవిష్యత్తులో జరిగే ఎన్నో విపత్తుల నుంచి వాస్తు శాస్త్రము మనను కాపాడుతుంది. వాస్తు అనునది మన జీవితము అని అనుకోవలసిన అవసరం లేదు. మన జీవితములో వాస్తు ఉండడం మంచిదని నా ప్రగాఢ అభిప్రాయము. ప్రతి క్షణమూ, ప్రతి నిమిషమూ వాస్తు.... వాస్తు అనమని నేను అనడం లేదు, ఇది ఒక నమ్మదగిన శాస్త్రము. కావున దీనిని పాటించడం వల్ల అనేక విధాలైనటువంటి లాభాలు మనకు జరగడం ఖద్దు.

నేను కూడా బాగా చదివినవాడినే. ఒక పట్టాన నేను దేనినీ నమ్మను. కానీ నా స్వంత విషయంగా వాస్తు శాస్త్రము ఎన్నోసార్లు నిరూపించబడినందువల్ల కాస్త చిన్నపాటిగా నమ్మకం ఏర్పడింది. తదనంతరం కొన్ని పరిశోధనలు చేశాను. అవన్నియూ పూర్తిగా ఫలవంతమయ్యాయి. దానితో వాస్తు శాస్త్రంపై నమ్మకం ఏర్పడి పరిశోధనలను చాలా అధికం చేసి చివరికి నేను నేర్చుకున్న నాలుగు విషయాలను పుస్తక రూపకంగా ప్రజలకు అందిస్తూ వస్తున్నాను. వాస్తు శాస్త్రము యొక్క విలువ బాగా తెలిసినవాడిని కావడంతో మీకు పదే పదే తెలియజేస్తున్నాను. వాస్తు శాస్త్రమును పాటించండి. వాస్తు శాస్త్రమును పాటించిన వారందరూ లాభపడ్డారు. కావుననే మీకు తెలియజేయడం జరిగినది.


వాస్తు శాస్త్రం అంతా బోగస్ అని, కొందరు బ్రతకడానికి ఏర్పాటు చేసుకున్న శాస్త్రము అని కొంత మంది అభిప్రాయము. వారు చదువుకున్న వారు కావచ్చు లేదా చదువు లేని వారు కావచ్చు. వాస్తు శాస్త్రం యొక్క అనుభవాలు నాకు జరుగకమునుపు వాస్తు శాస్త్రము అంటేనే మండిపడేవాడిని. వాస్తు శాస్త్రవేత్తలను చూస్తే పీకలదాకా కోపము వచ్చేది. మరి నేడు..... నేనే ఒక వాస్తు శాస్త్రవేత్తగా తయారయ్యాను. కారణం శాస్త్రము యొక్క శక్తి, నిబద్ధత, నిరూపితము.

కావాలంటే మీరే అమెరికా యందలి ఎన్నో గృహాలను పరిశీలించండి. ఈశాన్య లోపాలతో ఎన్నో గృహాలు నిర్మించబడి ఉంటాయి. ఏదో ఒక విధమైనటువంటి సమస్యలతో వారు తల్లడిల్లిపోతూ ఉంటారు. ఈశాన్యం కోత పడడంతో వాయవ్య, ఆగ్నేయాలు పెరగడం తథ్యం కదా! ఆగ్నేయ, వాయవ్యాలు పెరగడం వల్ల కలహాలు, అసంతృప్తికర జీవితం, కోపం అధికం కావడం, భార్యా భర్తల మధ్యలో తగవులు, విడాకులు, మానసిక క్షోభలు, కాని పనులతో వేగి పోవడం, తాత్కాలిక సుఖాలకే వెంపర్లాడటం, కొద్ది రోజులు దేవుడు ఉన్నాడని, కొద్ది రోజులు దేవుడు లేడని తలిచే పరిస్థితులు రావడం లాగా జరుగుతుంటాయి.




పై గృహము ఒక సాధారణమైన గృహము. నలు దిక్కులు సమముగా ఉండి గృహస్థులకు

మంచి ఫలితాలు ఇచ్చును. ఈ క్రింది పటమును గమనించండి.




ఈ రెండు పటాలలో తేడాను స్పష్టంగా గమనించే ఉంటారు. ఈ రెండవ పటమునకు ఒక మూల కోత పడినది. ఈ మూల భాగం పేరే ఈశాన్య భాగము. ఈ ఈశాన్యమునకు ఎక్కడైతే లోపం జరిగి ఉంటుందో అక్కడ అనేక సమస్యలు చుట్టుముట్టి ఉంటాయి. నా మాటపై మీరు విశ్వాసం ఉంచవలసిన అవసరం లేదు. కానీ పై గృహాలు ఎక్కడెక్కడ ఉన్నాయో గమనించుకోండి. అక్కడి వారి పరిస్థితులను క్షుణ్ణంగా గమనిస్తే మీకు ప్రతి ఒక్క విషయమూ తెలిసిపోతుంది. ఇలాంటి పరిశోధనలు ఎన్నో చేసే నేటి ప్రస్తుత నవీన వాస్తు శాస్త్రము తయారైనది. మీకు ఓపిక ఉంటే మీరు కూడా పరిశోధనలు చేసుకోవచ్చును. చివరికి రెండు రెళ్ల నాలుగు అనే విషయం తేలుతుంది. శాస్త్రము ఎక్కడైనా శాస్త్రమే కదా!

మరి.... ఇంత ఖచ్చితంగా శాస్త్రం నిరూపించబడి ఉన్నట్లు అయితే వాస్తు శాస్త్రము పాటించిన వారందరూ పూర్తిగా బాగుపడాలి కదా! మరి వారందరూ ఎందుకు పూర్తిగా అభివృద్ధి ఫలాలను అందుకోవడం లేదు. ఈ ప్రశ్న మీకు ఉదయించే ఉంటుంది. ఇప్పుడు సమాధానమును చూద్దాం. వాస్తు శాస్త్రములో ఏ దోషమూ లేదు. కానీ ఉన్నదంతయూ వాస్తు శాస్త్రము చెప్పే వారిలోనే.

తగిన రీతిలో పరిశోధనలను కావించక ఏవో రెండు వాస్తు పుస్తకాలను చదివి వాస్తు శాస్త్రవేత్తలమంటూ కొందరు బయలుదేరారు. ఇలాంటి వారు ఇచ్చిన వాస్తు సలహాలను పాటించిన ఎందరో గృహస్థులకు సరియైన ఫలితాలు కానరావడం లేదు. పైగా చెడు ఫలితాలు కూడా వస్తున్నాయి. అయితే వీరు తీసుకునే రుసుము ప్రజలకు ఎంతో అందుబాటులో ఉంటుంది. దీనివల్ల ప్రజలు కూడా వీరిపై ఆసక్తి కనపరిచి వీరిచే వాస్తు సలహాలను పొంది నష్టపోవడం జరుగుతున్నది. అందువల్ల అధిక శాతం ప్రజలకు వాస్తు శాస్త్రంపై నమ్మకం సడలిపోయింది. మనం ఇంతకుమునుపే ఎన్నోసార్లు వాస్తు శాస్త్రవేత్తల యొక్క విషయాన్ని చర్చించుకున్నాము, అది ఏమిటంటే వాస్తు శాస్త్రవేత్తలకు ఒక డిగ్రీ అంటూ లేకపోవడం. ఒక క్రమశిక్షణా పద్ధతులు లేకపోవడం వల్ల ఎవరు పడితే వారు వాస్తు శాస్త్రవేత్తలమంటూ సమాజంలో బయలుదేరారు. వచ్చిన చిక్కంతా వీరి నుంచే.


చదువుకున్న వారు విజ్ఞులైన మీలాంటి వారికి ఇంతకు మించి వాస్తు శాస్త్రము గురించి చెప్పాల్సిన అవసరం లేదనుకుంటాను. ఒక అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్తచే గృహ పరిశీలన కావించినట్లు అయితే

మంచి ఫలితాలను ఇచ్చే చక్కటి వాస్తు సలహాలను మీకు అందించడం జరుగుతుంది. అయితే సాధారణంగా వీరు కాస్త రుసుమును ఎక్కువగా తీసుకోవడం జరుగుతుండవచ్చును. వీరికి రుసుము ఇవ్వడానికి కొందరు సంశయించి తక్కువ రుసుము తీసుకుంటున్నారు కదా అని ఎవరిని పడితే వారిని పిలిపించుకొని ప్రజలు నష్టపోవడం జరుగుతుంది. ఇటువంటి కారణాల వల్ల అధిక శాతం ప్రజలకు వాస్తుశాస్త్రంపై నమ్మకం చాలా భాగం పోయింది.

పూణె జిల్లాలో జరిగిన ఒక సంఘటనను చూడండి. ప్లాస్టిక్ పైపులు తయారు చేసే ఒక ఫ్యాక్టరీ వారు పిలవడంతో ఈ మధ్యనే పూణెకు వెళ్లడం జరిగింది. యజమాని పేరు సాగర్. వీరి బావమరిది ఢిల్లీ యందలి ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో డాక్టర్‌గా పని చేస్తున్నారు. వెకేషన్ కోసం వీరు పుణెకి వచ్చారు. వీరికి వాస్తు పేరు ఎత్తితే మహా కోపము. వీరికి తెలియకుండా సాగర్ గారు నన్ను పిలిచారు. మేము ప్రోగ్రామ్‌లో ఉండగా అనుకోకుండా సమయానికి డాక్టర్ గారు వచ్చారు. నేను వాస్తు శాస్త్రవేత్తనని, ఫ్యాక్టరీ పరిశీలన నిమిత్తమై ఆంధ్రా నుంచి వచ్చానని డాక్టర్ గారికి తెలిసిపోయింది. నేను ఉన్నానని కూడా చూడకుండా వాస్తు శాస్త్రమును అపహ్యించుకో సాగాడు. అంతా బోగస్ అని, బద్ధకస్థుల సంపాదనా మార్గమని, ఇలా రకరకాలుగా రెచ్చగొట్టసాగాడు. మితిమీరడంతో వీరితో వాదనకు దిగాను. దాదాపుగా రెండు గంటల సమయం గడిచాక వీరు కాస్త మెత్తబడ్డారు. చివరికి ఒక పరీక్షను పెట్టారు. ఒక గృహానికి వెళదాము వారింటి పరిస్థితిని చెప్పగలరా! అని సవాలు చేయడంతో దానికి నేను సిద్ధ పడ్డాను. ఇలా వాస్తు ప్రోగ్రామ్‌కు వెళ్లినప్పుడల్లా సమయమంతా ఇటువంటి సవాళ్లకే సరిపోతూ ఉంటే పిలిపించిన వారి పరిస్థితి ఏమగును. దీనిని దృష్టిలో పెట్టుకొని సమయం వృర్థం అవుతుంది, వద్దని తెలియజేయడంతో డాక్టర్ గారు పకపకా నవ్వారు. ఇలాగైతే నేను ఓటమిని ఒప్పుకోవాల్సి వస్తుందనే భావనతో సమయం పోయినా ఫర్వాలేదని తలచి ఆ ఇంటిని చూసేందుకు ఫీజును ఇస్తే వస్తానని తెలిపాను. ఈ మాట అన్న వెంటనే నా ముందు చెక్కును విసిరి ఎంత వ్రాసుకుంటావో వ్రాసుకో అన్నారు. అప్పటికే 10 మంది గుంపు తయారయ్యారు. ఈ గుంపుతో డాక్టర్ గారు ప్రత్యేకంగా 15 నిమిషాలు మాట్లాడారు. అంతటి గుసగుసలెందుకో నాకు అర్థం కాలేదు. నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ఏదో మా కుటుంబ విషయాలు అని దాటవేశారు. సరే ఇక గత్యంతరం లేక సవాలును స్వీకరించి డాక్టర్ తెలిపిన ఇంటికి వెళ్లాము. మధ్యదారిలో ఆ ఇంటి గురించి మేము వెళ్తున్న వారిలో చర్చకు వచ్చింది. "ఏ పని చేసినా కోట్లకు పడగలెత్తుతున్నారని వద్దంటే డబ్బు వస్తోందని ఏ కారణం వల్ల ఇంతేసి డబ్బు వారికి వస్తుందో అర్థం కావడం లేదని" ఇలాగా రకరకాలుగా మాట్లాడుకోసాగారు.

అర గంట తర్వాత వారి ఇంటికి చేరుకున్నాము. ఇంటిని మొత్తం క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. సవాలు కావడంతో ఒకటికి నాలుగు సార్లు మొత్తం గృహాన్ని అంతటినీ పరిశీలించాను. అతి సూక్ష్మంగా గృహాన్ని చూశాను. ఈ గృహానికి ఏ మూల బాగుండడం వల్ల డబ్బు వస్తోందో అనే కారణాన్ని పట్టుకోవాలని పదే పదే పదే పదే వెతికాను. అవసరం లేకపోయినా గృహానికి కొలతలు తీశాను, అలాగైనా కారణం లభిస్తుందేమోనని అందుబాటులో వున్న, నాకు తెలిసిన అన్ని పద్ధతులను పాటించాను, గృహస్థులను చూశాను. చివరికి నా 15 సంవత్సరాల అనుభవాన్ని ప్రక్కన పెట్టి నా

ఓటమిని ఒప్పుకున్నాను. ఆ గృహాన్ని ఇక్కడ చూడండి.




కాంపౌండ్‌లో గృహము దాదాపుగా ఈశాన్యము, ఉత్తరమునకు ఉంది. వాయవ్యమున కాస్త ఖాళీ స్థలము, దక్షిణమున పూర్తి బయలు, ప్రహారీ గోడ బయట దక్షిణ భాగములో నాలుగు అడుగుల లోతు నాలుగు అడుగుల వెడల్పు గల కాలువ, ఇంటికి నైరుతి భాగమున ముఖ ద్వారము, లోపల ద్వారములన్నియూ వ్యతిరేక దిశలో, ప్రహారీకి పశ్చిమ నైరుతిలో గేటు కలవు. ఇన్ని దరిద్రాలు ఉండగా వీరికి బాగుగా జరగడం ఏమిటని దీర్ఘాలోచన చేశాను. సమాధానం తట్టలేదు, శత్రువుకు శత్రువు మిత్రుడు అన్నట్లుగా అన్నీ వ్యతిరేక దిశలో ఉంటే బాగుగా జరుగుతుందేమోనని ఒక్క క్షణం ఆలోచన చేసి తిరిగి సరిదిద్దుకున్నాను. ఒకవేళ ఇదే నిజమైతే మన పూర్వపు ఋషులు పై విధానం లాంటి గృహాలను నిర్మించుకోమని తెలిపే వారు కదా! బుర్రబద్దలు కొట్టుకున్నా ఆ గృహములోని రహస్యం తెలియలేదు. గుంపులోని ఒక పెద్ద మనిషి నా ప్రక్కకు వచ్చి వీరికి గురువు ఆశీర్వాదం ఉండడం వల్ల బాగా జరుగుతోందని సెలవిచ్చాడు. నిజమే కాబోలని తలచాను. అయితే నేను మాత్రం నాకు తెలిసి ఈ గృహము దరిద్రానికి సంబంధించినదని తెలిపాను.

అందరం కలిసి సాగర్ గారి ఇంటికి వెళ్లాము. దారి పొడుగునా డాక్టర్ గారి ఎత్తిపొడుపు మాటలతో తల కొట్టేసినట్లు అయింది. ఇంతటి అవమానాన్ని నేను ఏనాడు చూడలేదు. డాక్టర్ గారు ఇచ్చిన చెక్‌ను వాపసు ఇచ్చేశాను. పచ్చి మంచితీర్థం కూడా ముట్టడానికి మనస్కరించడం లేదు. ఇక సాగర్ గారి ఫ్యాక్టరీని గమనించే ఉత్సాహం ఉన్నా, నా మాటకు విలువ ఉండదని తలచి నేను చూస్తానని ముందుకు రాలేదు. ఇక గుంపులోని వ్యక్తులు కొందరు అసహ్యంగా నా ప్రక్క చూడటం, ఇంకొందరు ఆరాధనగా చూడడం, ఇంకొందరు వెకిలిగా నవ్వడం, ఒక ప్రక్క డాక్టర్ గారి సూటిపోటి మాటలు, ఛ ఇంత అవమానం ఎప్పుడూ జరగలేదని తలచాను.

ప్రతి ఒక్క వ్యక్తిలోనూ జ్ఞానము అనేది ఉంటుంది. నాలో ఉన్న జ్ఞానం నన్ను హుషారు చేసింది. అవమానం కథ ప్రక్కకు పెట్టాలి. అసలు విషయం తోడాలి. అంత డబ్బు రావడానికి కారణం ఎక్కడ ఉంది. వారి ఇంటిలో కూడా విలువైన వస్తువులు ఎక్కువగా ఏమీ కనిపించలేదు. అయితే ఫలహారాలు,

ఇత్యాది విషయాలలో అద్భుతమైన రుచులు, వివిధ రకాలైనటువంటి ఫలహారాలు చేయడంతో నా ఆలోచన ముందుకు సాగకపోయింది. రాత్రికి నా ప్రయాణం. ఇక ఎవరితో మాట్లాడటానికి మనస్కరించక లాడ్జ్‌కి వెళ్లిపోవాలని నిర్ణయించుకొని అందరి దగ్గరా సెలవు తీసుకొని బయలుదేరాను. లాడ్జ్‌కు వెళ్లిపోయి స్నానం కావించి అరగంట ధ్యానం చేసుకున్నాను. ప్రశాంతంగా కళ్లు తెరిచి భగవంతునికి ప్రార్థన కావించాను. నా ప్రయాణానికి ఇంకా రెండు గంటల సమయం కలదు. ఆహారం తీసుకోవాలని ఇచ్ఛ లేదు. ప్రయాణ సమయం కోసం కాచుకున్నాను. ఇక ఏమీ ఆలోచన చేయదలుచుకోలేదు. తలపండిన శాస్త్రవేత్తలతో అతి క్షుణ్ణంగా ఈ విషయాన్ని చర్చించాలని నిర్ణయించుకున్నాను. నా రుసుము కాకుండా నా ప్రయాణ ఖర్చులు కూడా సాగర్ గారు ఇవ్వలేదు. ఇంత జరిగాక నేను వారిని ఎలా డబ్బులు ఇవ్వమని అడిగేది. ఆలోచనకు దొరకని విషయం కావడంతో ఆలోచన చేసి ప్రయోజనం లేదని తలచి ఏ ఆలోచనా లేని మానసిక స్థితిలో ఉండి లగేజీని తీసుకుందామని లేస్తుండగా కాలింగ్ బెల్ మోగడంతో వెళ్లి తలుపు తీశాను. ఎదురుగా డాక్టర్ గారు, సాగర్ గారు, ఇరువురు పెద్ద మనుష్యులు.

గదిలోనికి వారిని ఆహ్వానించాను. జరుగబోయే సంఘటనలకు సిద్ధపడ్డాను. నా మనస్సు మాత్రం పిరికిది కాదు. కానీ జరిగిన వాస్తవం చిన్నది కాదు, వాదన ఏ రీతిలో మొదలు పెట్టాలో ఆలోచన చేస్తుండగా, డాక్టర్ గారు ఇలా అన్నారు "ఈ మాత్రం తెలియని మీరు వాస్తు చూస్తామని దేశంపై ఎలా పడ్డారు. మీలాంటి వారి వల్లే వాస్తు శాస్త్రంపై విశ్వాసం పోతున్నది" అనడంతో నోట మాట రాక చూస్తుండి పోయాను. బయట ఎవరో నవ్వుతున్నారు. గదిలోకి వచ్చిన వారిలో కూడా ఎంత ఆపుకుందామన్నా తెలియని నవ్వు బయట పడుతున్నది. కానీ డాక్టర్ గారిలో కోపం కనిపిస్తున్నది. నేను అయోమయంలో ఉన్నాను. ఒక ప్రక్క అనుమానం, ఇంకో ప్రక్క అవమానం. ప్రయాణ సమయం చాలా దగ్గరకు వచ్చింది. లోపల టెన్షన్ మొదలవుతున్నది. ఈ కథ ఇలా నడుస్తుండగా ఒక్కసారిగా బయటి నుంచి నలుగురు వ్యక్తులు లోనకు వచ్చారు. అందరూ బిగ్గరగా నవ్వడంతో డ్రామా ముగిసింది.

కలిసి కట్టుగా ఆడిన నాటకం బయట పడింది. ఆ గృహములోని వారికి దరిద్ర్యం నిండా ఉంది. బయట పడకుండా నన్ను అమోయమానికి గురి చేయడానికి ఇంటికి రెండు గంటలలో బయట నుంచి, స్నేహితుల నుంచి కొన్ని వస్తువులను తెప్పించుకొని నాటకానికి తెరతీశారు. నిండా అప్పులు, అనారోగ్యాలు, రీసెంట్‌గా ఒకరి వెంట ఒకరు కైలాసానికి ఎగురుకుంటూ వెళ్లారట.

ఇంత పెద్ద నాటకానికి తెరతీసిన డాక్టర్ గారు మనస్ఫూర్తిగా క్షమాపణను కోరుకొని వద్దంటున్నా వినకుండా చెక్కును ఇచ్చారు. సమయం లేదన్నా వినకుండా పూణె నుంచి ఢిల్లీకి పిలుచుకు వెళ్లారు తను నూతనంగా నిర్మించబోయే గృహ స్థలాన్ని పరిశీలించడానికి.

వాస్తు శాస్త్రము ఈ రోజు పుట్టుకొని రాలేదు. ఎక్కడో జన్మించినది కాదు. మహా గొప్ప మేధావులైనటువంటి ఋషులు తమ మేధస్సును రంగరించి తమ శక్తులను దారబోసి తయారు చేసినది ఈ వాస్తు శాస్త్రము. కాలానికి అనుగుణంగా కొన్ని మార్పులు సంపాదించుకొని నేటి నవీన వాస్తు శాస్త్రము తయారు అయినది. మహా మేధావులైనటువంటి సంఘ హితవు కోరే ఋషులు ఏ పని చేసినా సమాజ శ్రేయస్సు కొరకే. అంతేకాని మన కీడు ఎంచడానికి ఏ శాస్త్రాన్ని బహిరంగం చేయరు. మంత్ర శాస్త్రం వల్ల సమాజం ఇబ్బందుల పాలు అవుతుందని తలచి రహస్యంగానే ఉంచారు. అందుకే నేడు

మంత్ర శాస్త్రం జను బాహుళ్యం లోనికి రాలేక పోయింది. మన హితం కోరి వాస్తు శాస్త్రమును ఎందరో ఋషులు రచించి అందించారు. వారికన్నా మనకు తెలివి తేటలు, విజ్ఞానం అధికం కాదు. మన పూర్వపు ఋషులను మనము గౌరవించాలి. మన శాస్త్రాలకు మనము విలువను ఇవ్వాలి.

శాస్త్రము ఎప్పటికీ శక్తిని కలిగి పని చేస్తూనే ఉంటుంది. అయితే వాస్తు శాస్త్రము చెప్పే వారిలోనే విషయమంతా దాగి ఉంది. పదే పదే చెప్పినందుకు ఏమీ అనుకోకుండా అసలైన, లోతుగా గల శాస్త్రము యొక్క శక్తిని మీరు తెలుసుకున్నందుకు మీకు నా హృదయపూర్వక అభినందనలు.

**గృహము కొనువారికి :**

మీకు అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్త అందుబాటులో లేకపోతే కనీసం ఈ క్రింది విషయాలను పాటించడం వలన మంచి జరుగుతుందని, జరగాలని భావిస్తూ

1. కొను స్థలమునకు ఈశాన్యము కోత పడరాదు.
2. దక్షిణ, నైఋతి, పశ్చిమముల యందు కాలువలు, సరస్సులు, గుంతలున్న స్థలములను కొనరాదు.
3. తూర్పు మరియు ఉత్తరములు కోత పడిన స్థలములు మంచివి కాదు.
4. తూర్పు ఆగ్నేయము పెరిగిన స్థలము అశుభకరము.
5. దక్షిణ, పశ్చిమ, నైఋతిలు పెరిగిన స్థలము దరిద్రము.
6. తూర్పు, ఉత్తర, ఈశాన్యములు ఎత్తుగా ఉండి (మెరక) దక్షిణ, పశ్చిమ, నైఋతిలకు వెళ్ళు కొద్దీ పల్లమైనచో అవి చండాల స్థలములు.
7. ఉత్తర వాయువ్యము పెరిగిన స్థలము దోష పూరితము.
8. తూర్పు ఆగ్నేయ, దక్షిణ నైఋతి, పశ్చిమ నైఋతి, ఉత్తర వాయువ్య వీధి పోట్లు ఉన్న స్థలములను కొనరాదు.
9. సాధ్యమైనంత వరకు ఆగ్నేయ బ్లాక్ స్థలమును కొనకపోవడమే చాలా మంచిది.
10. తూర్పు, ఈశాన్య, ఉత్తరముల యందు బహుళ అంతస్థులు యుండి, దక్షిణ, పశ్చిమ, నైఋతిల యందు ఆటస్థలములు, మైదానములు ఉన్న స్థలములను కొనరాదు.

**స్థలము, ఇల్లు కొన్న తరువాత :**

1. ముందుగా స్థలశుద్ధి గావించవలెను.
2. ఈశాన్యములో గుంతలున్నచో వాటిని పూడ్చరాదు.
3. ఈశాన్యములో బావి ఉన్నచో అదృష్టవంతులే. శుభకరము.శ్రేష్ఠము.
4. ఈశాన్యములో మెట్లు ఉన్నచో వెంటనే కొట్టి వేయండి.
5. ఈశాన్యములో మూత గదులు ఉంటే ఒక్క క్షణం ఆలస్యం చేయక కొట్టివేయండి.
6. ఈశాన్యమును పల్లము చేసుకోండి.
7. ఈశాన్యములో బోరు వేసుకోవడం చాలా మంచిది.

8. కొళాయి (నల్లా) గుంతను ఈశాన్యములో ఉంచుకోవడం శ్రేష్ఠం.
9. ఈశాన్యములో నడక వచ్చు లాగున గేటును ఏర్పాటు చేసుకోండి.
10. గృహమునకు ఈశాన్యములో ద్వారములు ఉంచుకోండి.
11. గృహము యందు ప్రతి గదికి ఉచ్ఛస్థానములో ద్వారములు ఏర్పాటు చేసుకోండి.
12. ముఖ్య ద్వారమునకు ప్రహరీ గేటు దిమ్మె పోటు తగలకుండా జాగ్రత్త పడండి.
13. గృహముయందు కూడా ఈశాన్యం గది పల్లము కావడం శుభం.
14. ఈశాన్యం గదిలో ఎక్కువ కిటికీలు ఉండులాగున చూసుకోవాలి.
15. ఈశాన్యం గదికి ఎన్ని వాకిళ్ళున్నా తప్పులేదు.
16. శ్రీ పదమని ఈశన్యం గదికి నాలుగు వాకిళ్ళు ఉంచి గృహములో వాస్తు దోషాలుంటే శుభము జరుగదు.
17. తూర్పు ఈశాన్యము, ఉత్తర ఈశాన్య ద్వారములను మూతలు వేయక, నడక ఎక్కువ ఉండులాగున జాగ్రత్తలు తీసుకోవాలి.
18. తూర్పు భాగంలో ఎక్కువ ఖాళీ స్థలము ఉంచుకోవడం చేయాలి.
19. తూర్పు పల్లం కావడం శ్రేష్ఠం.
20. తూర్పు స్థలంలో బావి ఉండడం కీడు కాదు. శుభకరము.
21. గృహము బయట తూర్పు స్థలములో మెట్లు ఇంటికి పోటు వచ్చులాగున ఏర్పాటు చేసుకోరాదు.
22. ఆగ్నేయము పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆగ్నేయ ద్వారములను వెంటనే తొలగించి గోడ కట్టుకోవాలి.
23. తూర్పు ఆగ్నేయ ద్వారము కూడా తొలగించుకొని గోడ పూరించాలి.
24. ఆగ్నేయములో ద్వారమును తొలగించుకోవచ్చు. కానీ కిటికీలు ఉండడం దోషం కాదు. ఆగ్నేయ మూల మూతపడరాదు.
25. దక్షిణ ఆగ్నేయములో ద్వారముండడం ఏమాత్రము తప్పు కాదు. అయితే పశ్చిమ వాయువ్యములో, దక్షిణ ఆగ్నేయములో రెండు ద్వారములు ఉండడం మంచిది కాదు. ఇలా ఉంటే ఏదో ఒక ద్వారమును మాత్రమే వాడుకోవాలి.
26. దక్షిణమున గుంతలను వెంటనే పూడ్చివేయాలి.
27. దక్షిణ స్థలమును ఇంటి ఫ్లోరింగ్‌కన్నా ఎత్తుగా ఉండటం శుభం.
28. దక్షిణ ప్రహరీ బలంగా, ఉత్తర ప్రహరీకన్నా ఎత్తుగా ఉండాలి.
29. దక్షిణములో ఉన్న వృక్షములను కొట్టరాదు.
30. దక్షిణ భాగము ద్వారా వాడుక నీరు బయటకు వెళ్ళరాదు.
31. దక్షిణములో వాలు వరండాలు వేసుకోరాదు.
32. దక్షిణములో బలమైన రాతి అరుగులు నిర్మించడం చాలా మంచిది.
33. నైఋతిలో ఉపగృహము వేసుకోవడం ప్రశస్థము.
34. నైఋతిలో ఉన్న అరుగులను కొట్టరాదు.

35. నైఋతిలో ఉన్న వృక్షాలను ముట్టడం కూడా తప్పే. ఎటువంటి పరిస్థితుల లోను కొట్టివేయరాదు.
36. నైఋతిలో గుంతలున్నచో తక్షణమే పూడ్చివేయండి.
37. నైఋతిలో ప్రహారీ దెబ్బతిని ఉంటే ఒక్క క్షణం ఆలస్యం చేయక పునర్నిర్మించుకోండి.
38. నైఋతి ద్వారా వాడక నీరు బయటకు వెళ్ళరాదు.
39. నైఋతి ప్రహారీ గోడకు గూళ్ళు ఉండరాదు.
40. పశ్చిమము పల్లముగా ఉండరాదు.
41. పశ్చిమ ప్రహారీ గోడకు ఆనుకొని నిరభ్యంతరముగా రాతి అరుగుల నిర్మాణము కావించవచ్చు.
42. పశ్చిమ ప్రహారీకి ఆనుకొని షెడ్ ఉన్న తప్పులేదు. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.
43. పశ్చిమము యందు ఎక్కువ ఖాళీ స్థలము ఉండరాదు.
44. పశ్చిమము ద్వారా వాడుకనీరు బయటకు వెళ్ళరాదు.
45. పశ్చిమములో మహావృక్షాలను పెంచుకోవడం శ్రేష్టము.
46. పశ్చిమములో ఫ్లోరింగ్, గృహము యందలి ఫ్లోరింగ్ కన్నా ఎత్తుగా ఉండడం అత్యంత శుభదాయకము.
47. పశ్చిమ ప్రహారీ గోడకు అత్యవసరమనుకుంటే తప్ప గూళ్ళు ఉంచరాదు.
48. గృహమునకు పశ్చిమ వాయువ్యమందు కిటికీ ఉండడం శ్రేష్ఠము.
49. వాయువ్యము మూల మూత గృహములు ఉండరాదు.
50. ఉత్తర వాయువ్యము పెరగడం మహా దోషము. ఉత్తర వాయువ్య నడక చండాలమైనది.
51. ఉత్తర వాయువ్యములో గుంతలు ఉండరాదు.
52. ఉత్తరము కోత పడరాదు.
53. ఉత్తర ద్వారము మంచిది.
54. ఉత్తరములో ఎక్కువ ఖాళీ స్థలము ఉండాలి.
55. ఉత్తరము పల్లమై ఉండాలి.
56. వాడుకనీరు ఉత్తరము ద్వారా నిరభ్యంతరముగా బయటకు వెళ్ళవచ్చు.
57. ఉత్తరములో లెట్రిన్ గుంతలు, ఇంకుడు గుంతలు, వేసుకోవచ్చు.
58. గోబర్ గ్యాస్ ప్లాంట్లు తగు మాత్రం జాగ్రత్తలు తీసుకొని నిరభ్యంతరంగా వేసుకోవచ్చు.
59. ఉత్తర ప్రహారీ గోడకు ఎన్ని గూళ్ళు ఉన్నా తొందర లేదు.
60. ఉత్తర ఈశాన్య నడకలు శుభప్రదము.

మీ భవిష్యత్తు మీకు ఖచ్చితంగా ముఖ్యము. ఎంతో ఖర్చు పెట్టి గృహాన్ని నిర్మించుకోవచ్చును. వాస్తు విషయంగా రాజీ పడడం ఎప్పటికీ మంచి పద్ధతి కాదు. అన్ని విషయాలలో మీకు అనుకూలంగా ఉన్నట్లు అయితే భారతదేశం నుంచి మీరున్న దేశానికి వచ్చి వాస్తు చూడటానికి నేను సిద్ధమే. నాకు శ్రమ అంటూ ఏమీ లేదు. నా పాస్‌పోర్టు కూడా సిద్ధంగా ఉంది.

నా ఫోన్ నెంబర్ :- 98481 14778

విదేశాల నుంచి అయితే :- 0091 98481 14778

ఇ-మెయిల్ :- peegeess@gmail.com

## అతి ముఖ్యమైన విషయాలు

దాదాపుగా 5 సంవత్సరాల క్రితం నెల్లూరు నుంచి ఒకావిడ ఫోన్ చేసింది. మా అబ్బాయి అమెరికాలో ఉన్నాడు. సంవత్సరం క్రితం ఒక భవంతిని నిర్మించాడు, భవంతిలో చేరిన సంవత్సరానికే కొడుకు, కోడలు ఇరువురూ విడిపోయారు, మీరు దయచేసి అమెరికా వెళ్లి ఆ గృహాన్ని చూసి రాగలరా! అనడంతో దూరభారం కాబట్టి మీ అబ్బాయిచే నాకు ఫోన్ చేయించి వీసా పంపితే వెళ్లగలను అని చెప్పాను. చివరికి వారి అబ్బాయి ఫోన్ చేయలేదు, ఈవిడ మాత్రం నెలకు మూడు నాలుగు సార్లు ఫోన్ చేసేది. వాస్తు శాస్త్ర విలువ ఈవిడకు బాగా తెలుసు. కానీ అమెరికాలో ఉన్న వీరి అబ్బాయికి వాస్తు శాస్త్రంపై ఏ మాత్రం నమ్మకం లేదు. బలవంతం చేసి నేను ఎలా వెళ్లగలను. వాస్తు చూపించుకునేందుకు వారికి ఉత్సాహం ఉండాలి. అయిష్టతతో వాస్తు చూడటానికి వెళ్లరాదు అనేది నా ప్రగాఢ నిర్ణయము. అమెరికాలో ఉన్న వారి అబ్బాయికి వాస్తు చూపించుకోవడం ఎంత మాత్రమూ ఇష్టం లేదు. అలాంటప్పుడు నేను ఎలా వెళ్లగలను.


ఆశ్చర్యమేమిటంటే రెండు నెలల తర్వాత వారి అబ్బాయి అమెరికా నుంచి నాకు ఫోన్ చేయడం మొదలు పెట్టాడు. పరిస్థితుల ప్రభావానికి ఎంత ధీరుడైనా భీరువు కావాల్సిందే. అదే మనం ముందు జాగ్రత్తలో ఉంటే మనకు మనం సహాయం చేసుకున్నట్లు అవుతుంది కదా! ఎంతసేపూ వాస్తు అనునది ఒక మూఢనమ్మకమూ అనుకోవడమే తప్ప కనీసం ఒక్క నిమిషం పాజిటివ్‌గా ఆలోచన చేస్తే మన సొమ్ము ఏం పోతుంది. మనం ఎంత వరకు చదివామో మనకు తెలుసు. అయితే నేడు ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లు కూడా వారి గృహాలకు వాస్తు చూపించుకుంటున్నారు. కలెక్టర్ అంటే మాటలా, ఒక జిల్లాకే రాజు. వాస్తు శాస్త్రము అనునది ఒక నిరూపితమైన శాస్త్రము. నమ్మకమూ లేదా మూఢనమ్మకము అనునది ఎంత మాత్రమూ కాదు. ఇకనైనా కాసేపు వాస్తు శాస్త్రము పని చేస్తుందని తలచి కొన్ని జాగ్రత్తలు తీసుకోండి. దీని వల్ల మీకు మీ కుటుంబానికి ఎంతో మంచిది. ఇందులో ఏ బలవంతమూ లేదు. ఒకవేళ మీరు వాస్తు శాస్త్రమును నమ్మము అనేటట్లు అయితే ఎలాగూ గృహాన్ని నిర్మించుకుంటున్నారు కదా. ఆ నిర్మించేది ఏదో వాస్తు శాస్త్ర రీత్యా నిర్మించడం వల్ల చాలా మంచిది. మీరు మాత్రం వాస్తు శాస్త్రమును నమ్మాల్సిన అవసరం లేదు. అతి ముఖ్యమైన విషయాలు కొన్ని మీకు తెలిపెదను. వాటిని పాటించి నిర్మాణము సాగించండి. మీరు వాస్తు శాస్త్రమును నమ్మవద్దు.

ఎన్నో రహస్యాల మేళవింపు అయినదే వాస్తు శాస్త్రము. ఏవో రెండు పుస్తకాలు చదివి వాస్తు శాస్త్రము అంతా తెలుసు అనుకోవడం మంచి పద్ధతి అయినా కాకపోయినా స్వంత నిర్ణయాలు తీసుకోవడం మాత్రం చేయవద్దు. అనుభవజ్ఞుల సలహాను పాటించి నిర్మాణం సాగించడం అత్యుత్తమమైన పద్ధతి.

అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఒక అదృశ్య రహస్యమైన విషయమును మీకు ఇప్పుడు తెలియజేస్తున్నాను. ఏ ప్రాంతంలో అయితే వాస్తు శాస్త్రమును పాటించరో ఆ ప్రాంతంలో వీరు నిర్మించే గృహానికి వాస్తు శాస్త్రమును పాటించినట్లు అయితే మహాద్భుతమైన ఫలితాలను మీరు పొందగలరు.


విదేశాలలో ఉన్న వారికి నేను ఇప్పుడు తెలిపే సలహాలు బాగా పనికి వస్తాయి.

1. మీరు నిర్మించబోయే గృహానికి బయట పశ్చిమ భాగం ఖాళీ ఉండడం పనికి రాదు. దీనివల్ల ఒక్కోసారి జీవనభృతిపై కూడా వేటు పడే అవకాశం బాగా ఉంది.
2. విదేశాల వారికి వాస్తు శాస్త్రంపై అవగాహన సరిగా లేదు. ఇటువంటి పరిస్థితుల్లో మీరు జాగరూకత వహించి ఈశాన్య భాగాలు (బ్లాక్) లభించేటట్లు అయితే వెంటనే కొనేయండి. ఈశాన్య బ్లాకుకు బలం ఎక్కువ.
3. తూర్పు ఈశాన్య వీధిపోటు, ఈశాన్య వీధిపోటు, ఉత్తర ఈశాన్య వీధిపోటు ఉన్న స్థలాలు మీకు లభించేటట్లు అయితే ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా వెంటనే కొనేయండి. మీరు ప్రస్తుతం గృహాన్ని నిర్మిస్తున్నారా లేదా అనే విషయం అనవసరం. బలమైన వీధిపోట్లు గల స్థలాలు మనకు ఉండడం ఎప్పటికీ మంచిదే.
4. మీరు కొనబోయే స్థలానికి ఉత్తర, ఈశాన్య మరియు తూర్పు భాగాలలో కొండలు, గుట్టలు లాంటివి ఉన్నట్లు అయితే అటువంటి స్థలాలు తక్కువ ధరకు వస్తున్నా కొనవద్దు.
5. గృహాన్ని నిర్మించడానికి ముందే ఈశాన్య భాగములో గోతిని త్రవ్వించుకోవడం చాలా మంచిది. (ఆ దేశ రూల్సు ఒప్పుకున్నట్లు అయితే).
6. మీరు కొనబోయే స్థలానికి దక్షిణ భాగం అపార్ట్‌మెంట్ కానీ, కొండలు లేదా గుట్టలు ఉన్నట్లు అయితే ధర ఎక్కువైనా ఆ స్థలాన్ని మీ స్వంతం చేసుకోండి.
7. దక్షిణం నుంచి ఉత్తరమునకు లేదా పశ్చిమం నుంచి తూర్పుకు పల్లముగా గల సైట్లు మీకు లభించేటట్లు అయితే నిరభ్యంతరంగా కొనవచ్చు.
8. గృహానికి లేదా ప్రహరీకి ఈశాన్య లోపం పనికి రాదు.
9. మీ బిల్డర్ ఎంత విసుక్కున్నా ఫర్వాలేదు ఈశాన్యంలో వంటగది లేని ప్లానును మాత్రమే చూపమనండి. చాలా గృహాలలో ఈశాన్యములో వంట గదులు ఉంటాయి. (ఈశాన్య లోపం గృహాలకు).
10. ఈ క్రింది పటమును గమనించండి.




మీరు కొనబోయే స్థలానికి పశ్చిమ, నైరుతి, దక్షిణ భాగాలు మేడలు ఉండడం లేదా కొండ గుట్టలు లాంటివి ఉండడం లేదా అపార్ట్‌మెంట్లు ఉన్నట్లు అయితే వెంటనే కొనేయండి. పూర్తి భద్రత, ధనాధిపత్యం, ఆరోగ్యం ఇత్యాది శుభ పరిణామాలు ఉంటాయి.

11. ఈ క్రింది పటములోలా స్థలాలు లభించననూ కొనవద్దు.




ఉత్తరం, ఈశాన్యము మరియు తూర్పు భాగాలలో కొండగుట్టలు, భారీ భవంతులు, అపార్ట్మెంట్లు లాంటివి ఉన్నట్లు అయితే ఇటువంటి స్థలాలను కొనవద్దు. అనారోగ్యం, అభద్రతా భావం, ఎదుగుదల లేకపోవడం, అవమానాలు, నిరాశక్తత, మజ్జు, ఒక్కోసారి మరణాలు, ధననాశనం ఇతరత్రా.

12. మీరు విదేశాలకు వెళ్లింది వ్యాపార నిమిత్తం కాదు, ఉద్యోగరీత్యా వెళ్లి ఉంటారు. కావున మీ పరపతి తగ్గిపోవడం మంచిది కాదు. మీ మాటకు విలువ తప్పనిసరిగా ఉండాలి. మీరు ఏ ఉద్యోగం చేస్తున్నా ఎదుగుదల ఉండాలి కదా! తూర్పు, ఈశాన్యం చెడకుండా చూసుకోండి.

13. విదేశాలలో చాలా గృహాలకు వ్యతిరేక దిశలలో లోనకు ఎంట్రన్స్ పెట్టుకుంటారు. ఉదాహరణకు తూర్పు రోడ్డు గల స్థలము తీసుకోండి. మన దేశంలో అయితే వాస్తు శాస్త్ర రీత్యా ఒక పద్ధతిగా తూర్పు ఈశాన్యం ద్వారా నడకలు సాగడానికి తూర్పు ఈశాన్యములో ద్వారము ఏర్పాటు చేసుకుంటాము. కానీ ఇతర దేశాలలో వాస్తు శాస్త్రంపై అవగాహన సరిగా లేక తూర్పు ఆగ్నేయంలో ద్వారము ఏర్పాటు చేసుకుంటారు. ఒకవేళ మీరు గృహం నిర్మించే ఆలోచనలో ఉన్నట్లు అయితే తూర్పు ఈశాన్యం గుండా నడకలు వచ్చేలా చూసుకోండి. తూర్పు ఆగ్నేయ నడకలు అశాంతికి గురి చేస్తాయి.

14. మీరు నిర్మించబోయే గృహానికి చుట్టూ బయలు ప్రదేశం ఎక్కువగా ఉన్నట్లు అయితే ప్రహరీని బాగా బలంగా నిర్మించుకోండి. ప్రహరీ లేనట్లు అయితే వ్యతిరేక దిశల నుంచి ఒత్తిడి అధికమై కీడు జరిగే అవకాశం ఎక్కువ. ప్రహరీ నిర్మాణంలో కొన్ని మెళకువలు పాటిస్తే అద్భుతమైన ఫలితాలను సాధించుకోవచ్చు. వాస్తు శాస్త్ర జాగ్రత్తలు తీసుకున్నట్లు అయితే అది మీకే కాకుండా మీ వంశాభివృద్ధికి కూడా తోడ్పడుతుంది. మీ పిల్లల భవిష్యత్తు, అభివృద్ధి మీకు అతి ముఖ్యమైన విషయం, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ జాగ్రత్తలు తెలపడమైనది.

15. కమ్యూనికేషన్ బాగా పెరగడంతో నేడు ప్రస్తుతం ఎందరో వాస్తు శాస్త్రవేత్తలు మీకు అందుబాటులో ఉంటారు. వారిలో మంచి అనుభవజ్ఞుని మాత్రం డబ్బుకు వెరవక సంప్రదించి తగిన సలహాలు పొందండి. జీవితాంతం మీకు భద్రత గల జీవనం లభిస్తుంది. ముందు జాగ్రత్తపరులు ఎప్పటికీ అదృష్టవంతులే. మీరు మంచి అదృష్టవంతులని నా విశ్వాసము.

## ప్రపంచంలోనే అతిపెద్ద వాస్తు వెబ్‌సైట్

ఉత్తర భారతదేశంలో ఓ పేరు కలిగిన ఓ వాస్తుశాస్త్రవేత్తను ఢిల్లీ మహానగరంలో ఒక కార్యక్రమంలో కలవడం జరిగింది. మాటల మధ్యలో దక్షిణ భారతీయులకు అంత తెలివి ఉండదని, ఏమి సాధించాలన్నా ఉత్తర భారతీయులకే చెల్లు అని సొల్లు మాటలు మాట్లాడటంతో మా ఇద్దరిమధ్యా మాటా, మాటా పెరిగి నువ్వెంత అంటే నువ్వెంత అనుకొనేంతవరకు వచ్చింది. వీరికి ఒక పెద్ద వాస్తు వెబ్‌సైట్ కలదు. ఇంకేం ఒక పందెం తయారుచేసాను. నీకు శక్తి ఉంటే ఒక పెద్ద వాస్తు వెబ్‌సైట్‌ను తయారుచేయమని ఛాలెంజ్ చేశారు. మాట పెరిగి వీరి సవాలును స్వీకరించడం జరిగినది. ప్రపంచంలోనే అతి పెద్దదైన వాస్తు వెబ్‌సైట్‌ను తయారుచేయడం జరిగింది.

మన దక్షిణ భారతీయుల పోటీకి తట్టుకోలేక వీరి వెబ్‌సైట్‌ను మూసివేశారు. అప్రతిహతంగా మన వెబ్‌సైట్ ఎన్నో విజయాలను చేజిక్కించుకుంది. దక్షిణ భారతంలో తయారైన నేటి మన **www.subhavaastu.com** ఈ వెబ్‌సైట్‌లో గృహనిర్మాణ, వివిధ గదుల నిర్మాణం, మొట్టమొదటిగా తెలుగులో సృష్టింప బడినటువంటి *e-books* , మంత్రాలయ రాఘవేంద్ర స్వామి మహిమల గురించి తయారు చేసిన *e-book* , సెల్‌ఫోన్‌లో వేసుకొనే వాస్తు ఆడియో ఫైల్స్, వీడియో ఫైల్స్, వివిధ భాషలలో చదవడానికి అనుకూలంగా వ్రాసిన వాస్తు విషయాలు, డైలీ వాస్తు టిప్, ఆస్క్ యువర్ క్వశ్చన్ ఇంకా మరెన్నో వాస్తు పరిజ్ఞానము కలిగిన విషయాలను పొందుపరచడం జరిగినది. ప్రతి రోజూ వెబ్‌సైట్ అప్‌లోడ్ అవుతూనే ఉంటుంది. ఏదో ఒక క్రొత్త విషయం వెబ్‌సైట్‌లో ఉంచడం జరుగుతూ ఉంటుంది.

రకరకాల ఫీచర్స్‌ను రూపొందించి ఉంచడం జరుగుతున్నది. వెబ్‌సైట్ చూసిన వారందరూ ఎన్నో రీతులా పొగడ్తలను కురిపిస్తున్నారు. మరువక వెబ్‌సైట్‌ను వీక్షించగలరు. వివిధ బాషలలో గల వాస్తు ఫ్లాష్ వెబ్‌సైట్‌లను కూడా వుంచడమైనది. ఉదాహరణకు తెలుగు ఫ్లాష్ వెబ్‌సైట్‌ను చూడవచ్చును. వాస్తు టిప్స్ లభిస్తున్నాయి. మీ వాస్తు శాస్త్ర అనుభవాలను తెలిపినట్లు అయితే వెబ్‌సైట్‌లో పబ్లిష్ చేయగలము.

## ముఖ్యసూచన

పూర్వకాలంలో వాస్తు ఎలా అభివృద్ధి చెందినదో, ఎంతటి జన బాహుళ్యత పొందినదో మనకైతే తెలియదు. అయితే పూర్వపు గ్రంథాలు ఎన్నియో నేటికీ పూర్వపు వాస్తు సంపదను మనకు అందిస్తున్నాయి. ఏదైనా ఒక విషయంలో ప్రపంచంయందలి ఏ ప్రాంతానికైనా సరే వెళ్ళి, విషయ పరిజ్ఞానాన్ని పొందవచ్చును. అయితే పూర్వకాలమునకు వెళ్ళి, అప్పటి పరిస్థితులను పరిశీలించే మార్గము మనకు తెలియదు కదా. కేవలం గ్రంథాలపై మాత్రమే ఆధారపడి అప్పటి పరిస్థితులను ఊహించడం వరకు అనుకూలం వుంటుంది. అయితే నేటి నవీన వాస్తుశాస్త్ర విషయంలో పరిశీలనలు చేయడానికి అవకాశం బాగా వుంది.

భారతదేశం ఖర్మ భూమి. ఎన్నో ఆచారవ్యవహారములతో కూడిన ప్రాంత సమూహము. కొందరి దుష్టుల చేతిలో పడి దేశం ఇలా అయ్యింది కానీ, లేదంటే అంగరంగ వైభవంగా, భూలోక వైకుంఠంగా, స్వర్గ ధామంగా, ఐశ్వర్య భూమిగా, కళకళలాడుతూ నిత్య శోభతో ప్రకాశిస్తూ  అన్ని దేశాల కన్నా మొదటి స్థానంలో ఉండవలసినది.

వాస్తు విషయంలో కూడా అనేక విధాలైనటు వంటి చర్చలు జరిగినాయి. మంచి వాస్తు పట్టు గల గృహంలో వుంటే, గృహస్థులు ఆనందంగా, సంతోషంగా వుంటారని తెలుపుతూ వాస్తు శాస్త్రవేత్తలు పుస్తక రూపకంగా విజ్ఞానాన్ని పదిమందికీ పంచుతారు.

ఏది ఏమైనా ఎంత దరిద్రుడి నైనా ఒక వాస్తు పట్టు గృహంలో నివాసము ఏర్పాటు చేసినట్లయితే 13 సం॥లోపుగానే అతని జీవితంలో తప్పకుండా మంచి మార్పులు సంభవిస్తాయి. ఈ  13 సం॥లను ఎలా కొలత ప్రామాణికముగా తీసుకోవడం జరిగినదో చూడండి.

నవగ్రహాలలో కేతువు – 7 సం॥లు, శుక్రుడు – 20 సం॥లు, రవి – 6 సం॥లు, చంద్ర – 10 సం॥లు, కుజుడు – 7 సం॥లు, రాహువు – 18 సం॥లు, గురువు – 16 సం॥లు, శని – 19 సం॥లు, బుధుడు – 17 సం॥లు.

పై విధంగా నవగ్రహాలకు జీవితకాలం వుంటుంది. శుక్ర దశ 20 సం॥లు. అన్నిటికన్నా ఎక్కువ సం॥లు శుక్రదశ మాత్రమే ఉంటుంది. తరువాత ఎక్కువ సం॥లు ఉండే  గ్రహం శని (19 సం॥లు ) ఒక్కనికే. ఒకవేళ ఒక దరిద్రుడిని మంచి వాస్తు పట్టుగల గృహములో ఉంచినప్పుడు, కచ్చితముగా ఆ సమయంలో అతనికి శని దశ మొదలైనప్పుడు మరియు శని గ్రహం అతనికి చెడు చేయు స్థానములో కూర్చున్నప్పుడు మొత్తం సం॥లు అనగా శనిలో శని, శనిలో బుధుడు, శనిలో కేతువు, శనిలో శుక్రుడు. ఈ విధంగా మొత్తం 12 సం॥ల పై మేరకు అతనికి బాగుండకపోవచ్చు.  శని గ్రహమునకు బుధుడు మిత్ర గ్రహము.  కేతువు శనికి మిత్ర గ్రహం కాదు. కానీ కేతువు దశ తక్కువ. అనగా 7 సం॥లు మాత్రమే. అయితే శని దశలో కేతువుకు  కేవలం ఒక సం॥ మాత్రమే వస్తుంది. ఆ సం॥లో మంచి వాస్తు పట్టు వున్న దరిద్రుని పరిస్థితులలో మార్పు సంభవించాలి. సమయం తక్కువ కావున, పూర్తి పరిస్థితులు అతనికి అనుకూలం చేయకపోయినట్లయితే, తరువాత వచ్చే శనిలో శుక్ర దశ  దాదాపుగా 3సం॥ల 2 నెలలు (శుక్రుడు శనికి మిత్రగ్రహం), ఈ శుక్రదశ అయిన తరువాత తప్పకుండా జాతకుని పరిస్థితులలో మంచి మార్పులు సంభవించాలి.

*జాతకరీత్యా చూసుకున్నచో ఈ విధానమును నేను ఒక మహా దరిద్రుడిని విషయంలో ప్రామాణికంగా తీసుకోవడం జరిగినది. అయితే జరుగుతున్న సంఘటనలు ఇంత దరిద్రంగా ఎక్కడా లేవు. మంచి వాస్తు పట్టు వున్న గృహంలో ఏ దరిద్రుడిని వుంచిననూ ఒక్కో సంవత్సరము గడిచేకొద్దీ అతని పరిస్థితులలో మంచి మార్పులు సంభవించాలి. సాధారణంగా 3 సం॥లకు మించి ఎక్కువ సమయం వేచివుండాల్సిన అవసరం ఉండదు. గట్టిగా అనకూడదు కానీ .... ఒక మంచి వాస్తు పట్టు గల గృహం యందు ఓ దరిద్రుడిని వుంచినప్పుడు సంవత్సరములోపల, లోపుగానే అతని పరిస్థితులలో మార్పు సంభవించవచ్చును.*

*ఏది ఏమైననూ వాస్తుశాస్త్రమనునది ఒక గొప్ప వరమని చెప్పవలెను. ఏ రీతిలో చూసిననూ వాస్తు శాస్త్రమునకు ఒక విలువ, ఒక గుర్తింపు కలవు. వాస్తు పాటించండి. తప్పకుండా మంచి మార్పులు సంభవిస్తాయి.*

**నన్ను ఎలా కలవాలి !**

మీరు మీ గృహమును నాతో పరిశీలింపచేయించుకోదలిస్తే క్రింద తెలిపిన సెల్‌ఫోన్‌కు కాల్ చేయగలరు. లేదా ఇ-మెయిల్ ద్వారానైనా నన్ను సంప్రదించ వచ్చును.


| | | |
|---|---|---|
| నా సెల్ ఫోన్ నెం. | : | **98481 14778** |
| ఇతర రాష్ట్రాలనుండి | : | **0 98481 14778** |
| ఇతర దేశాల నుండి | : | **00 91 98481 14778** |
| ఇ-మెయిల్ | : | ***peegeess@gmail.com*** |

చిరునామా :

**సురేష్ సిద్ధాంతి,**

**దాసరిమునిదాసు,**

**పాతాళగంగ రోడ్డు, శ్రీశైలం, (ఆంధ్రప్రదేశ్)**


***నేను వ్రాసిన పుస్తకాలు కావలసిన వారు నన్ను సంప్రదించవచ్చును.***

**శుభవాస్తు**

527 పేజీల పుస్తకం ఎందరో విమర్శకుల మెప్పును సైతం పొందినది. వాస్తు పుస్తకాలు వచ్చిన ఎన్నో సంవత్సరాల తర్వాత విడుదల అయిననూ రికార్డు స్థాయిలో పుస్తకాలు అమ్ముడుపోతున్నాయి.

వెల : కేవలం రూ.135/- మాత్రమే.

---

**శుభవాస్తు సలహాలు**

మీ కోసం ఎన్నో వాస్తు సలహాలను ఏరి కోరి పొందికగా కూర్చి మీకందించినటువంటి పుస్తకం. చక్కటి సలహాలు, అపూర్వ సంగతులు, ఎన్నో విషయాలు, సులభ రీతిగా సాగే అపురూప విలువైన సమాచారం.

వెల : రూ. 36/- మాత్రమే.

---

**శుభవాస్తు వీధిపోట్లు - ఫలితాలు**

భారతదేశంలో విడుదలైన ఎన్నో వాస్తు పుస్తకాలలోనే ఒక ఆణిముత్యంగా ఈ వీధిపోట్లు - ఫలితాల పుస్తకాన్ని చెప్పుకోవచ్చును. వీధిపోట్లపై వెలువడిన ఒక అద్భుతమైన గ్రంధము.

వెల : కేవలం రూ.62/- మాత్రమే.

---

**శుభవాస్తు వాస్తు ప్రశ్నలు - సమాధానాలు**

ఇందులోని రచనా శైలి కోసం పుస్తకము అమ్ముడు పోతున్నదంటే రచన ఎలాగుంటుందో మీరే అర్థము చేసుకోవచ్చు. ఆశ్రమ వాతావరణం, ఆహ్లాదంగా సాగే సంభాషణలు, అపూర్వ విషయాలు. ఒక అద్భుతమే.

వెల : రూ. 35/- మాత్రమే.

---

**శుభవాస్తు వాస్తు విశేషాలు**

ముఖ్య విషయాలను క్లుప్తంగా తెలుపుతూ వెలువరించినటువంటి పుస్తకం. ఆశ్చర్య పరుస్తున్న ఈ పుస్తక అమ్మకాలు. కొన్న వారందరూ తక్కువ ధరకే ఎక్కువ విషయాలు తెలియజేశారన్నారు.

వెల : కేవలం రూ.35/- మాత్రమే.

**శుభవాస్తు పడక గదులు - వాస్తు**

పడక గదులపై దేశంలోనే ప్రపథమంగా విడుదలైన అపురూప పుస్తకం. ఈ పుస్తకాన్ని కొన్న వారందరూ ఈ పుస్తక విషయాలను చూసి ఆశ్చర్యపోతున్నారు. ఇతరులచే కొనిపిస్తున్నారు.

**శుభవాస్తు పరిసర వాస్తు**

మనం ఊహించలేని ఎన్నో విషయాలు వాస్తు శాస్త్రంలో కలవు. ఇలాంటి ఎన్నో సంగతులను పరిసర వాస్తు పుస్తకంలో తెలుసుకోవచ్చును. ఈ పుస్తకాన్ని మొదటే ఎందుకు విడుదల చేయలేదని అనేకులు ప్రశ్నించారు.

**శుభవాస్తు విదేశాలు - వాస్తు**

వివిధ దేశాల గృహాలు, వాస్తు సవరణలు, కొత్త కొత్త సమాచారాలు. విదేశాలకు వెళ్లాలనుకునే వారి కోసం, విదేశాలలో నివసించే మన వారి కోసం, విదేశాల గురించి తెలుసుకోవాలను కుంటే ఈ పుస్తకం ఎంతో సహాయం చేస్తుంది. తక్కువ ధర ఎక్కువ సమాచారం.

**శుభవాస్తు మిని జనరల్ పాయింట్స్**

మామూలుగా జనరల్ పాయింట్స్ క్రమ పద్ధతిలో రావడం మీరు చూస్తుంటారు. కానీ ఈ పొట్టి పుస్తకంలోని జనరల్ పాయింట్స్ ఎంతగా ఆకట్టుకుంటాయో జీవితంలోనే ఇందలి విషయాలను మరచిపోము.

వెల :- ఊహించిన దాని కన్నా తక్కువ.

**శుభవాస్తు విద్యార్థులు - వాస్తు**

మీ ఇంట విద్యార్థులు ఉన్నట్లు అయితే ఈ పుస్తకం అమోఘంగా పనికి వస్తుంది. భావితరాలను మనం ఎలా తీర్చిదిద్దాలో ఈ పుస్తకం స్పష్టంగా తెలుపుతుంది.

**శుభవాస్తు గృహ ప్లానులు**

పూర్తి వాస్తు శాస్త్ర రీత్యా తయారు చేసిన గృహ ప్లానులు. ఒక పదానికి అర్థం తెలుసుకోవాలంటే నిఘంటువుని ఎలా అయితే చూస్తామో అలాగే గృహాన్ని నిర్మించాలంటే ఈ పుస్తకం మీకు అంతగా కలిసి వస్తుంది. ఈ పుస్తకాన్ని విదులుకోవడం సమంజసం కాదు.

### శుభవాస్తు తూర్పు - వాస్తు

తూర్పు దిశపై వెలువడిన విలువైన పుస్తకం. తూర్పు దిశ బలం, తూర్పు దిక్కు లోపాలు ఉంటే ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవాలి, ఎలాంటి సంఘటనలు జరుగుతాయి, పరిష్కార మార్గాలు, ఇత్యాది ఎన్నో విషయాల కూర్పు ఈ పుస్తకం.

### శుభవాస్తు ఆగ్నేయము - వాస్తు

అగ్గితో ఆటలాడవద్దని మన పెద్దలు మీకు తెలిపే ఉంటారు. ఇలాంటి అగ్గి కల ఆగ్నేయ స్థలము గురించి వెలుబడిన విలువైన పుస్తకం. ఆగ్నేయ దోషాలు, వాటి ఫలితాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు ఇందులో నిక్షిప్తము.

### శుభవాస్తు దక్షిణము - వాస్తు

దక్షిణం యమస్థానం. దక్షిణ దిక్కు లోపాలు, దక్షిణ దిక్కు యొక్క శక్తి ఇటువంటి ఎన్నో విషయాల గురించి తెలిజేసిన అమూల్య గ్రంధము.

### శుభవాస్తు నైరుతి - వాస్తు

నైరుతి బలము, నైరుతి దోషాలు, నైరుతి సరియైన రీతిలో లేకపోతే ఏనుగు లాంటి మనిషి పీనుగులా తయారవుతాడు. నైరుతి గురించి ఎన్నో విషయాలు ఇందులో చర్చకువస్తాయి. ఈ పుస్తక ప్రాముఖ్యత చదివితే బాగా తెలుస్తుంది.

### శుభవాస్తు పశ్చిమము - వాస్తు

పశ్చిమం శని స్థానం. శని బలం, పశ్చిమ బలం, దోష పరిహారము, పశ్చిమ బలాబలాలు, పశ్చిమంలో దోషము ఉన్నట్లు అయితే తీసుకోవలసిన జాగ్రత్తలు ఇలాంటి ఎన్నో విషయాల గురించి తెలియజేసినటువంటి పుస్తకం.

### శుభవాస్తు వాయువ్యము - వాస్తు

వాయవ్య దోషము అపర కుభేరుణ్ణి కూడా బికారిగా తయారు చేస్తుంది. డబ్బుతో వ్యవహారం చేసే వారు వాయవ్య స్థానమును గురించి జాగ్రత్తగా, పూర్తిగా తెలుసుకోవాలి. ఎన్నో వాయవ్య సంగతుల మిళితమే ఈ పుస్తకం.

### శుభవాస్తు ఉత్తరము - వాస్తు

ఉత్తరం కుభేర స్థానం, ధనాధిపత్యం. ఉత్తర దోషాలతో నలిగిన కుటుంబాలు, ఉత్తరం చెడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు లాంటి ఎన్నో విషయాల సంఘమమే ఈ ఉత్తరము – వాస్తు పుస్తకం.

### శుభవాస్తు ఈశాన్యము - వాస్తు

ఈశాన్యం ఈశ్వర స్థానం. అమృతం అమృతమని మన పెద్దలు అంటూ ఉంటారు. దాని రుచి అద్భుతమని తెలుపుతారు. కానీ వారు రుచి చూడలేదు. ఆహారంలో అమృతం రుచి ఎటువంటిదో దిక్కులు, మూలలలో ఈశాన్య శక్తి అటువంటిది. ఎన్నో ఈశాన్య సంగతులు కలకలిపి తయారైనది ఈ పుస్తకం.

### శుభవాస్తు వాస్తు సర్వస్వం

వాస్తు శాస్త్ర పుస్తకాల చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయే ఈ వాస్తు సర్వస్వం పుస్తకం త్వరలో విడుదల కాబోతున్నది. 1200 పేజీలు పై మేరకు గల ఈ పుస్తకములో వాస్తు శాస్త్రంపై ఎన్నో విషయాలను రచించడం జరిగినది. ప్రతి ఒక్కరి దగ్గర ఉండవలసినది ఈ పుస్తకం. విడుదల కాకముందే వేల కాపీలలో అమ్ముడుబోయి రికార్డు సృష్టించింది.

### శుభవాస్తు వంటగది - వాస్తు

వాస్తు శాస్త్ర రీత్యా వంట గదులు ఎలా ఉండాలి, ఏ ప్రాంతంలో వంట చేస్తే ఎటువంటి ఫలితాలు, ఏ ప్రాంతంలో వంట చేయరాదు లాంటి ఎన్నో విషయాలు తెలియజేసిన పుస్తకం.

### శుభవాస్తు వాస్తు అపూర్వం

ఎన్నో ముఖ్యమైన విషయాలు తెలియజేస్తూ పుస్తకం విడుదల కాకముందే ఎందరో మన్ననలను పొందిన ఈ పుస్తకం నిజంగా అపూర్వం.

### శుభవాస్తు *N.R.I.'s*కు వాస్తు సలహాలు

ముఖ్యమైన విషయాలను ఉచితంగా అందించడం కొరకు ఈ పుస్తకాన్ని తయారు చేయడమైనది. వెబ్‌సైట్‌లో ఉచితంగా ఈ పుస్తకం లభిస్తున్నది.